



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 343 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | గురువారం | 15 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## హసీనాపై బిగుసుకుంటున్న ఉచ్చు



సరిగ్గా పది రోజులైంది బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పదవికి రాజీనామా చేసి.. అప్పటినుంచి ఆమె భారత్ లోనే ఉంటున్నారు. బంగ్లాను వీడేప్పుడు లండన్ వెళ్లేందుకు ప్రయత్నం చేసినా అందుకు అనుమతి లభించలేదు. దీంతో ఢిల్లీ సమీపంలోని ఘజియాబాద్ లోనే ఉంటున్నారు హసీనా. మరోవైపు ఆ దేశంలో అల్లర్లు సద్దుమణిగి మిగతా 2లో..

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు



ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అర్వింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. మధ్యంతర బెయిల్ కోసం ఆయన పెట్టుకున్న పిటిషన్ ను సుప్రీం కోర్టు తిరస్కరించింది. దీంతో ఆయన ఇప్పట్లో జైలు నుంచి వచ్చే పరిస్థితి కనిపించడం లేదు. మద్యం విధానం కేసులో మార్చి నెలలో అరెస్టయిన కేజ్రీ.. మధ్యలో రెండు వారాల పాటు మిగతా 2లో..

## కమలావైపే భారతీయుల మద్దతు



ఏడాది నవంబర్ లో అమెరికా అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. రిపబ్లికన్ పార్టీ తరఫున మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ముచ్చటగా మూడోసారి పోటీ పడుతున్నారు. ఇక అధికార డెమోక్రటిక్ పార్టీ తరఫున ఆ దేశ ప్రస్తుత ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ రంగంలోకి దిగుతున్నారు. వాస్తవానికి ముందు మిగతా 2లో..



## రుషికొండ ప్యాలెస్‌పై సీఎం చంద్రబాబు

# కీలక నిర్ణయం

***విశాఖలో భీమిలీ వైపు ఉన్న బీచ్ రోడ్డులో గత వైసీపీ ప్రభుత్వం అయిదు వందల కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్ ని ఏమి చేయాలన్నది టీడీపీ కూటమి ప్రభుత్వానికి ఇప్పటికీ అర్థం కావడం లేదు. దానికి రిసార్ట్స్ గా వాడుకుందామా అంటే అది నివాస భవనం మాదిరిగా నిర్మించారు. పోనీ సదస్సులు సమావేశాలకు వినియోగిద్దామా అంటే అందులో ఒకటి రెండు కాన్ఫరెన్స్ హాల్స్ ఉన్నాయి కానీ మిగిలినవి విడిది కోసం ఏర్పాటు చేసినట్లుగానే డిజైన్ చేశారు. ఈ నేపథ్యంలో హెటల్స్ ఇతర బిజినెస్ సెక్టార్ కి అద్దెకి ఇవ్వాలని చూసినా దానికి ఏ మేరకు సరిపోతుంది అన్నది చూడాల్సి ఉంది.***

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**
ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి రెండు నెలలుపై దాటింది కానీ రుషికొండ విషయంలో మాత్రం ఈ రోజుకీ ఒక నిర్ణయం తీసుకో లేకపోతోంది. ఇదిలా ఉండగా ఏపీ టూరిజం మీద చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మరోసారి రుషికొండ ప్యాలెస్ ప్రస్తావన వచ్చింది. రుషికొండ ప్యాలెస్‌ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి అన్నది ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అయిదు వందల కోట్లతో రుషికొండ వద్ద ప్యాలెస్ ని గత ప్రభుత్వం నిర్మించిందని దానిని ముఖ్యమంత్రి నివాసం కోసం నిర్మించిందని అన్నారు. అందులో సగం మిగతా 2లో..

పిఠాపురంలో పవన్ కల్యాణ్‌కు

## షాకిచ్చిన టీడీపీ



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :**
పిఠాపురంలో జనసేనకు బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వంలో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన అన్న క్యాంటీన్లలో పవన్ కల్యాణ్ ఫొటో లేకపోవడంతో జనసేన కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తు న్నారు. రాష్ట్రం మొత్తం కూడా ఆగస్టు 15న అన్న క్యాంటీన్లను ప్రారంభించాలని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మొత్తం 183 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి మిగతా 2లో..



కళ్లలో కారంకొట్టి టీడీపీ నేత

## దారుణ హత్య

### నారా లోకేష్ వార్నింగ్!

**గుంటూరు, విశ్వంవాయిస్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో టిడిపి మాజీ సర్పంచ్ ను హత్య చేసిన సంఘటన స్థానికంగా ప్రజలను ఒక్కసారిగా షాక్ గురి చేసింది. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం హెూసూర్ గ్రామంలో టిడిపి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు దారుణ హత్యకు గురయ్యారు. టిడిపి మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నేత శ్రీనివాసులు మిగతా 2లో..

## పెద్దిరెడ్డిపై హైకోర్టు 'అనర్హత' కత్తి



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై అనర్హత కత్తి వేలాడుతోంది. దీనికి సంబంధించి తాజాగా హైకోర్టు చేసిన వ్యాఖ్యలు.. మరింతగా ఆయనకు సెగ పెంచుతున్నాయి. వరుస విజయాలతో 40 ఏళ్లుగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పుంగనూరు నియోజకవర్గం నుంచి పెద్దిరెడ్డి విజయం దక్కించుకుంటున్నారు. అయితే.. ఈసారి ఎన్నికల్లోఆయన విజయం దక్కించుకున్నా.. ఆయనకు ప్రత్యర్థులుగా ఉన్న బీసీవై నాయకుడు మిగతా 2లో..

ఏకగ్రీవంగా

## బొత్స ఎన్నిక



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఉమ్మడి విశాఖ జిల్లా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో సీనియర్ వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నిక అయిపోయారు. ఈ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు మిగతా 2లో..

జగన్‌పై కిరణ్‌కుమార్ రెడ్డి

## సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
గత వైసీపీ ప్రభుత్వం అరాచకాల గురించి వివరించాలంటే ఒకరోజు ఏమాత్రం సరిపోదని, గత అయిదు సంవత్సరాలు వైసీపీ చేసిన అరాచకాలు తలుచుకుంటే ప్రజలు భయపడి పోతున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మిగతా 2లో..

మెడలు వంచాం..

## విజయం సాధించాం

### జగన్ పవర్ ఫుల్ కామెంట్స్ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
వైసీపీ ఓటమి పాలు అయి రెండున్నర నెలలు అయింది. ఓటమి బాధ నుంచి ఇంకా కోలుకోలేదు. ఈ నేపథ్యంలో విశాఖ జిల్లా ఎమ్మెల్సీ సీటుకు ఉప ఎన్నిక వచ్చి పడింది. మామూలుగా అయితే ఈ సీటు టీడీపీ కూటమి ఖాతాలోనే అని అంతా అనుకున్నారు. కానీ వైసీపీ అధినాయకత్వం సీరియస్ గా తీసుకోవడంతో పాటు సీనియర్ నేత బొత్స సత్యనారాయణను రంగంలోకి దింపడంతో కూటమి ఆలోచనలో పడింది అన్న టాక్ వినిపించింది. ఒక విధంగా చూస్తే కూటమి విజయావకాశాలు ఏ మేరకు ఉంటాయన్న దానితో పాటే పోటీ మాత్రం ఢీ అంటే ఢీ అన్న పరిస్థితికి వైసీపీ తెచ్చింది అని అంటున్నారు. ఇక జగన్ సైతం ఎంపీటీసీలు జెడ్పీటీసీలతో నేరుగా సమావేశాలు నిర్వహించడం కూడా ఉపయోగపడింది అని అంటున్నారు. అధినేత వారిని పిలిపించుకుని మాట్లాడడం దిశా నిర్దేశం చేయడంతో వారిలో కూడా ఒక రకమైన ఆత్మ విశ్వాసం ఏర్పడింది. మరో వైపు టీడీపీకి కూడా ఎక్కువ మందిని మిగతా 2లో..

## వైసీపీ విలీనం!

### షర్మిల వేసిన బాంబు !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**
ఏపీలో వైసీపీ పరిస్థితి చూస్తే రాజకీయంగా అగమ్యగోచరంగా ఉందని అంటారు. వైసీపీ ఘోర పరాజయం తరువాత సరైన దిశను చూసుకోవడంలోనే విపరీతంగా ప్రయత్నాలు చేస్తోంది. పార్టీలో ఎవరు ఉంటారో ఎవరు పోతారో తెలియని నేపథ్యం ఉంది. అటువంటి వైసీపీని నిర్వీర్యం చేయాలని ఒక వైపు టీడీపీ జనసేన బీజేపీ కూటమి చూస్తోంది. అధికారంలో ఉండడం కూటమి పార్టీలకు అడ్వాంటేజ్. వైసీపీని తొలి రోజులలోనే అణచివేస్తే రానున్న కాలంలో తమకు ఎలాంటి పోటీ ఉండదన్నవి కూటమి మిగతా 2లో..

వల్లభనేని వంశీ కేసులో

## కోర్టు బిగ్ ట్విస్ట్ !



**గన్నవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
కృష్ణా జిల్లా గన్నవరంలో టీడీపీ కార్యాలయం దాడి, విధ్వంసం కేసుకు సంబంధించి గన్నవరం వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ కు ఏపీ హైకోర్టు ఊరటనిచ్చింది. ఆగస్టు 20 వరకు ఆయనను అరెస్టు చేయొద్దని తెలిపింది. ఈ మేరకు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో వల్లభనేని వంశీ ఊపిరి పీల్చుకున్నారు. 2014, 2019ల్లో టీడీపీ తరఫున వల్లభనేని వంశీ గన్నవరం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో గెలిచాక కొద్ది రోజులకే వైసీపీకి అనుబంధంగా కొనసాగారు. ఈ క్రమంలో మిగతా 2లో..

తెలంగాణ సీఎం టూర్

## పెట్టుబడులతో రాక !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతరెడ్డి చేసిన ప్రయోగం.. విశేషంగా ఆకర్షిస్తోంది. అమెరికాలో దాదాపు వారం రోజులు, దక్షిణ కొరియా లో నాలుగు రోజుల పాటు మకాం వేసి మరీ తెలంగాణలో పెట్టుబడులు రాబట్టేందుకు చేసిన ప్రయత్నం ఫలించింది. ఒక ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం (అది వారమే అయినా) విదేశాల్లో పర్యటించి పెట్టుబడు లు ఆకర్షించిన ముఖ్యమంత్రిగా రేవంత్ పేరు తెచ్చుకున్నారు. తాజాగా పెట్టుబడులు యాత్రను ముగించుకుని సీఎం రేవంత్ బృందం హైదరాబాద్‌కు తిరిగి చేరుకుంది. శంషాబాద్ విమానాశ్రయంలో వీరికి ఘన స్వాగతం లభించింది. ఇక మిగతా 2లో..

## మనోభావాలు దెబ్బ తింటున్నాయా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో అన్నా క్యాంటీన్లు దేశ స్వాతంత్ర దినోత్సవం వేళ ఘనంగా ప్రారంభం కానున్నాయి. దానికి సంబంధించి సర్వం సిద్ధం అయిపోయింది. అయితే అన్న క్యాంటీన్ భవనాల మీద దివంగత నేత ఎన్టీఆర్ సీఎం చంద్రబాబు ఫోటోలు మాత్రమే ఉన్నాయి. దాంతో జనసైనికులు గుస్సా అవుతున్నారు. ముఖ్యంగా పిఠాపురం జనసైనికులు అయితే ఈ విషయంలో మీడియా ముందుకు వచ్చి మరీ రచ్చ చేస్తున్నారు. మా మనోభావాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని వారు మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## హసీనాపై బిగుసుకుంటున్న ఉచ్చు

నోబెల్ బహుమతి గ్రహీత యూనస్ సారథ్యంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. దీంతోపాటు మధ్యలో హసీనా నేరుగా మాట్లాడకున్నా.. తిరిగి బంగ్లాదేశ్ వెళ్తాననే సంకేతాలు ఇచ్చారు. ఇదంతా పక్కనపెడితే యూనస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టాక హసీనాను దారుణంగా విమర్శించారు. ఆమెను 'రాక్షసి' అని అభివర్ణించారు. దీన్నిబట్టే ఆయన ఎలాంటి ఉద్దేశంలో ఉన్నారో తెలిసిపోతుంది. మరోవైపు హసీనాకు బద్ధ శత్రువు, బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ) అధినేత్రి, మాజీ ప్రధాని ఖలీదా జియాను జైలు నుంచి విడిపించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతాన్నాయి. కాగా, హసీనాను మళ్లీ సొంతగడ్డపై కాలుపెట్టే పరిస్థితి లేకుండా చేసే పని కూడా మొదలైంది.

**నోరిప్పిన హసీనా :** పదవి కోల్పోయిన తర్వాత హసీనా తొలిసారి మంగళవారం బెంగాలీలో ఓ ప్రకటన విడుదల చేశారు. దీనిని ఆమె కుమారుడు సజీబ్ వాజెద్ ట్వీట్ చేశారు. గత నెలలో మొదలైన ఆందోళనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు, జర్నలిస్టులు, అవామీ లీగ్ ఉద్యమకర్తలు, ప్రజలు చనిపోవడంపై హసీనా ఆవేదన వ్యక్తంచేశారు. 1975 ఆగస్టు 15న తన తల్లిదండ్రులు, ముగ్గురు సోదరుల హత్యతో తానెంత బాధపడినదో వివరించారు.

## కేజ్రీవాల్‌కు సుప్రీంలో చుక్కెదురు

బెయిల్ పై బయటకు వచ్చారు. అది కూడా లోక్ సభ ఎన్నికల ప్రచారం కోసం కావడం గమనార్హం. ఆ గడువు తీరిన వెంటనే తిరిగి తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. అయితే, ఇది జరిగి రెండు నెలుల దాటింది. దీంతో కేజ్రీ మరోసారి బెయిల్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, ఫలితం దక్కడం లేదు. కేజ్రీవాల్ పై మద్యం విధానం కేసులో తొలుత ఈడీ తర్వాత సీబీఐ కేసులు నమోదు చేశాయి. ఇప్పుడు ఆయన బెయిల్ కోరింది సీబీఐ కేసులోనే. తన అరెస్టుకు వ్యతిరేకంగా కేజ్రీ వేసిన పిటిషన్ పై సీబీఐకి నోటీసులిచ్చిన న్యాయస్థానం మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. కాగా, కేజ్రీవాల్ ను జూన్ చివరలో సీబీఐ అరెస్టు చేసింది. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. తొలుత ఢిల్లీ హైకోర్టుకు వెళ్లగా అరెస్టు చట్టబద్ధమేనని తేల్చింది. దీంతో కేజ్రీవాల్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఇక్కడా ఊరట లభించలేదు. మరోవైపు సుప్రీం తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. కాగా, మొదటి కేసు అయిన ఈడీ కేసులో కేజ్రీవాల్ కు గత నెల 12నే మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

## కమలావైపే భారతీయుల మద్దతు

అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ అమెరికా అధ్యక్ష పదవికి పోటీ చేయడానికి రంగంలోకి దిగారు. అయితే ఆయనకు వయసు సమస్యగా మారడంతో చివరకు సొంత పార్టీ నేతల విమర్శల మధ్య పోటీ నుంచి తప్పుకున్నారు. దీంతో భారత సంతతికి చెందిన ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ రంగంలోకి దిగారు. కాగా అమెరికాలో పెద్ద ఎత్తున ఉన్న భారతీయ అమెరికన్లు ఎవరికి మద్దతు ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం డెమోక్రటిక్ పార్టీ తరపున బరిలోకి దిగుతున్న కమలా హారిస్ భారత సంతతికి చెందిన వ్యక్తే అయినా ఆమె భారత వ్యతిరేకి అని టాక్ నడుస్తోంది. అయినప్పటికీ డోనాల్డ్ ట్రంప్ ను ఇప్పటికే ఒక పర్యాయం అధ్యక్షుడిగా అమెరికా ప్రజలు చూసి ఉండటం, ఆయన వ్యవహార శైలి ఏంటో తెలుసుకుని ఉండటంతో కమలా హారిస్ వైపే భారతీయ అమెరికన్లు మొగ్గు చూపుతున్నారని అంటున్నారు. తాను అధికారంలోకి వస్తే భారీ సంఖ్యలో వలసదారులను దేశం నుంచి బహిష్కరిస్తానని ట్రంప్ చెబుతుండటంతో భారతీయ అమెరికన్లు కమలా హారిస్ వైపు మళ్లుతున్నారని తెలుస్తోంది. వాస్తవానికి భారతీయ అమెరికన్లు ముందు డోనాల్డ్ ట్రంప్ కు మద్దతు ఇద్దామనుకున్నారు. అయితే తాజా నివేదికల ప్రకారం భారతీయ అమెరికన్లలో 68 శాతం మంది డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ కు అనుకూలంగా ఉన్నట్టు ఒక సర్వే తేల్చింది. 29 శాతం మంది భారతీయ అమెరికన్లు మాత్రమే డోనాల్డ్ ట్రంప్ కు మద్దతు ఇస్తున్నట్టు తేలింది. ముఖ్యంగా అమెరికాలోని జార్జియా, కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూజెర్సీ వంటి రాష్ట్రాల్లో భారతీయ అమెరికన్లు పెద్ద ఎత్తున ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాల్లో కమలా హారిస్ కు భారీ ప్రయోజనం చేకూరే అవకాశాలు ఉన్నాయని నివేదికలు పేర్కొంటున్నాయి. 2022 నాటికి అమెరికాలో దాదాపు 4.8 మిలియన్ల భారతీయ అమెరికన్లు ఉన్నారు.

## కీలక నిర్ణయం

బడ్జెట్‌ని అయినా టూరిజం శాఖకు కేటాయించక పోవడం దారుణం అన్నారు. అయినా రుషికొండ ప్యాలెస్ ని ఎలా ఉపయోగించుకోవాలి అన్నది ఆలోచిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో అందరి సూచనలు ఆలోచనలు పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. అంటే రుషికొండ ప్యాలెస్‌ని టూరిజం ప్లేస్ గానే చూడాలన్నది ప్రభుత్వం ఆలోచనగా చెబుతున్నారు. దాంతో మరి కొద్ది రోజులలో ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అంటున్నారు. మరో వైపు చూస్తే ఏపీలో టూరిజం రంగం వైసీపీ హయాంలో పూర్తిగా దెబ్బ తిన్నదని చంద్రబాబు విమర్శించారు. కరోనా కంటే కూడా గత ప్రభుత్వం అసమర్థత కారణంగానే టూరిజం రంగానికి నష్టం వాటిల్లింది అని అన్నారు. వైసీపీ ప్రభుత్వం వైఖరి కారణంగా టీడీపీ అప్పట్లో చేసుకున్న కీలక టూరిజం ఒప్పందాలు అన్నీ కూడా వెనక్కి పోయాయని ఆయన ఆరోపించారు. ఈ రోజుకీ ఏపీలో టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదంటే అది గత ప్రభుత్వం నిర్వాకమే అని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత హయంలో కాంఫౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ అన్నది 20.6 శాతం వృద్ధి ఉంటే వైసీపీ ఏలుబడిలో అది కాస్తా 3.3 శాతానికి పడిపోయిందని అన్నారు. అంతే కాదు తమ ప్రభుత్వం అప్పట్లో ఏపీ పర్యాటక శాఖ అభివృద్ధి కోసం 880 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని అదే వైసీపీ ప్రభుత్వం చూస్తే కేవలం 213 కోట్ల రూపాయలు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. తాము అప్పట్లో పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటే దాని ద్వారా 1,939 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తద్వారా 10,573మందికి ఉద్యోగాలు వచ్చాయని చంద్రబాబు గుర్తు చేశారు. అదే గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసుకుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు.

## షాకిచ్చిన టీడీపీ

రంగం సిద్ధమైంది. డొక్కా సీతమ్మ పేరుతో కూడా భవిష్యత్తులో క్యాంటీన్లు ప్రారంభిస్తామని గతంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అయితే అందరికంటే ముందు పవన్ నియోజకవర్గం పిఠాపురంలో టీడీపీ నేత వర్మ అన్న క్యాంటీన్‌ను పునఃప్రారంభించేశారు. నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కల్యాణ్‌తో సంప్రదించకుండానే అన్న క్యాంటీన్‌ను మొదలుపెట్టడంపై జనసేన అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. పవన్‌తో ఎలాంటి సంబంధం లేకుండా వర్మ అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఇది టీడీపీ కార్యక్రమంలా చేయడంతో జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్న క్యాంటీన్‌పై కేవలం ఎన్టీఆర్, చంద్రబాబు ఫొటోలు మాత్రమే ఉండటంపై జనసేన నేతలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే లేకుండా ఇంత పెద్ద కార్యక్రమాన్ని ఎలా ప్రారంభిస్తారని వర్మను జనసేన కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. మరోవైపు పవన్ కల్యాణ్ లేకపోవడంపై కూడా వారు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

## దారుణ హత్య

బహిర్భూమికి వెళ్ళినప్పుడు గుర్తు తెలియని వ్యక్తులు కళ్ళల్లో కారం కొట్టి అతనిని చంపేశారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే దారుణ హత్య మాజీ సర్పంచ్ గా పనిచేస్తున్న శ్రీనివాసులు ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలోనే కొనసాగుతున్నారు. ఈ సంఘటన పైన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు రాజకీయ కారణాలు ఉన్నాయా లేదా వ్యక్తిగత కారణాలు ఉన్నాయా అన్న కోణంలో పోలీసుల దర్యాప్తు సాగుతుంది. ఎన్టీఆర్‌కు పెను ప్రమాదం..తీవ్ర గాయాలు నిందితుల కోసం గాలింపు అయితే తెలుగుదేశం పార్టీ నేత శ్రీనివాసులు హత్య కేసులో ఇప్పటికే ఆధారాలు సేకరించామని కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు.. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆయన స్థానిక పోలీసులు సహా గ్రామస్తులతో మాట్లాడారు. ఈరోజు సాయంత్రంలోపు నిందితులను పట్టుకుంటామని వెల్లడించారు. నిందితులను పట్టుకోవటానికి గాలింపు కొనసాగుతుందని ఆయన తెలిపారు శ్రీనివాసులు. తలపై వెనకనుంచి గొడ్డలితో నరికినట్టు గుర్తించామని, ఈ కేసులో అన్ని కోణాలలో విచారణ జరుపుతున్నామని తెలిపారు. టీడీపీ నేత శ్రీనివాసులు హత్యను ఖండించిన లోకేష్.. జగన్ పై ధ్వజం ఇదిలా ఉంటే టిడిపి నేత దారుణ హత్య పై మంత్రి నారా లోకేష్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. టిడిపి మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాసులు హత్యను ఖండించిన లోకేష్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కోసం కీలకంగా పనిచేశారని, కక్షతోనే వైసీపీ నేతలు దారుణానికి ఒడిగట్టారని మండిపడ్డారు. ప్రజలు తిరస్కరించిన జగన్ అండ్ కో పాత పంధాను మార్చుకోవడం లేదని నిప్పులు చెరిగారు.

## పెద్దిరెడ్డిపై హైకోర్టు 'అనర్హత' కత్తి

సహా.. టీడీపీ నేత చల్లా రామచంద్రారెడ్డి కూడా కొన్ని విషయాలను లేవనెత్తుతూ.. హైకోర్టును ఆశ్రయించారు. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నా.. వాటిని ఎన్నికల అఫిడవిట్‌లో చూపించకుండా.. మోసపూరితంగా విజయం దక్కించు కున్నారననేది పెద్దిరెడ్డిపై బోడే రామచంద్రయాదవ్, చల్లాలు చేసిన ప్రధాన ఆరోపణ. ఈ క్రమంలోనే ఎన్నికల సమయంలో పెద్దిరెడ్డి సమర్పించిన అఫిడవిట్‌ను పేర్కొంటూ.. దానిలో పేర్కొనని 500 గజాల ఇంటి స్థలం, ఒక చెరువు స్థలం సహా మరికొన్ని ఆస్థులను వారు కోర్టు ముందు ఉంచారు. ఇవన్నీ.. పెద్దిరెడ్డి సతీమణి పేరుతో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా కొన్ని మనవల పేరుతోనూ ఉన్నాయని వివరించారు. వీటి వివరాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేసి విజయం దక్కించుకున్నారని తెలిపారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు.. తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆయనపై అనర్హత ఎందుకు వేయకూడదని పెద్దిరెడ్డి తరఫున న్యాయవాదిని ప్రశ్నించింది. ఇదేసమయంలో తాజా ఎన్నికల్లో పుంగనూరు నుంచి పోటీచేసిన అభ్యర్థులకు కూడా నోటీసులు జారీ చేసింది. తాజా అసెంబ్లీ ఎన్నికలలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గట్టి పోటీనే ఎదుర్కొన్నారు. వైసీపీ హవా లేకపోయినా.. రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ తుడిచిపెట్టుకుపోయినా ఆయన మాత్రం6 వేల మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన కుమారుడు మిథున్‌రెడ్డి కూడా రాజంపేట నుంచి ఎంపీగా విజయం దక్కించుకున్న విషయం తెలిసిందే. అయితే.. తాజాగా హైకోర్టు ఎన్నికల అఫిడవిట్ విషయంలో సీరియస్‌గా ఉండడంతో ఏం జరుగుతుందనేది చూడాలి. కేసు విచారణ వచ్చే నెల9వ తేదీకి వాయిదా పడింది.

## బొత్స ఎన్నిక

చేశారు. ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేసిన షఫీ విత్ డ్రా చేసుకోవడంతో బొత్స ఒక్కరే మిగిలారు. దాంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం కానుంది. అయితే ఇది అధికారికంగా ఎన్నికల సంఘం గురువారం ప్రకటించనుంది. ఇదిలా ఉంటే ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన షఫీగా వైసీపీ నేతలు ఎడతెరిపి లేని చర్చలు జరిపి ఆయనను రాజీకి తెచ్చారని అంటున్నారు. దాంతో వైసీపీ పెద్దల మాటలకు అంగీకరించి షఫీ బుధవారం తన నామినేషన్ ని ఉప సంహరించుకున్నారు. దీంతో బొత్స వర్గం ఊపిరి పీల్చుకుంది. నిజానికి ఇద్దరు అభ్యర్థులు ఉంటే కనుక ఈ నెల 30న పోలింగ్ నిర్వహించాల్సి వచ్చేది. కానీ ఇపుడు బొత్స ఒక్కరే రంగంలో ఉన్నారు. మరో వైపు టీడీపీ కూటమి పోటీ చేయకపోవడం బొత్సకు నెత్తిన పాలు పోసినట్లు అయింది. లేకపోతే క్యాంప్ రాజకీయాలు పెద్ద ఎత్తున సాగేవి. ఏకంగా ముప్పై కోట్ల దాకా సొమ్ము కూడా ఖర్చు అయ్యేది అని అంటున్నారు. ఇపుడు పెద్దగా ఆయాసం పడకుండానే బొత్స పెద్దల సభలో అడుగు పెట్టనున్నారు. ఆ విధంగా బొత్స పెద్దరికం నిలబడింది అని అంటున్నారు. బొత్స పదవీకాలం 2027 డిసెంబర్ 8 దాకా ఉండనుంది. అంటే మరో మూడేళ్ల నాలుగు నెలలు అన్న మాట. గట్టిగా నలభై నేలల పదవీ కాలం చేతిలో ఉండడంతో బొత్స మళ్లీ ఉత్తరాంధ్ర రాజకీయాల్లో చక్రం తిప్పడానికి అవకాశం ఏర్పడుతుందని అంటున్నారు.

## సంచలన వ్యాఖ్యలు

బీజేపీ నాయకుడు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జగన్ ఆయన సొంత చిన్నాన వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు గురించే పట్టించుకోలేదని, ఆయన ప్రజల గురించి ఏమి పట్టించుకుని ఉంటాడు చెప్పండి అని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వ్యంగంగా అన్నారు. అనంతపురంలో బీజేపీ నాయకులతో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పలు విషయాలపై చర్చలు జరిపారు. తరువాత మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి వైసీపీ నాయకుల తీరుపై మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు చేసిన అరాచకాలు తట్టుకోలేక ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, ఆ షాక్ నుండి ప్రజలు ఇంకా కోలుకోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నదని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. అయితే రెండు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అరాచకాలు చేస్తుందని వైసీపీ నాయకులు ఆరోపించడం సిగ్గుచేటు అని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. ప్రజలు ప్రతి విషయం గమనిస్తున్నారని, వైసీపీ ప్రభుత్వం లో ఎన్ని అరాచకాలు జరిగాయో వాళ్ళు మర్చిపోలేదని, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి వైసీపీ నాయకులు అనేక ఆరోపణలు చేస్తున్నారని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తి చేస్తారని, అమరావతిని రాజధానిగా నిర్మిస్తారని, చంద్రబాబు సమర్థవంతమైన పాలనలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రధాని నరేంద్ర మోదీ పూర్తిగా సహకరిస్తారని, అందులో ఎలాంటి అనుమానం లేదని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ జిల్లాలోని ప్రజలు చాలా సంతోషంగా ఉంటారని, రైతుల కష్టాలు తీరిపోతాయని కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేస్తే చంద్రబాబు నాయుడు చరిత్రలో నిలిచిపోతారని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. జిల్లాల పునర్విభజన కారణంగా ప్రజలకు ఎలాంటి మేలు జరగదని, తాను సీఎం అయి ఉంటే విభజించిన జిల్లాలను మళ్లీ కలిపేసే వాడినని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు. జగన్ నిర్లక్ష్య ధోరణి వలన ఆంధ్రప్రదేశ్ ప్రజలు చాలా నష్టపోయారని కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. జగన్ ఐదు సంవత్సరాలు సీఎం గా ఉన్నారని, ఆయన సొంత చిన్నాన్న వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసును చేధించలేక పోయారని, ఇక ప్రజలకు ఏం న్యాయం చేసి ఉంటాడో అనే విషయం ప్రజలే అర్థం చేసుకోవాలని మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితులు ఎవ్వరూ తప్పించుకోలేరని, చట్టపరంగా అందరికీ శిక్ష పడుతుందని మాజీ సీఎం, బీజేపీ నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు.

## విజయం సాధించాం

ఫిరాయింపులకు గురి చేయడం వల్ల చెడ్డ పేరు మూటకట్టుకోవడం అవుతుంది అన్న ఆలోచనలో ఎక్కడో తట్టినట్లుంది. మొత్తానికి కూటమి పోటీ నుంచి తప్పుకుంది. దానికి అనేక కారణాలు ఉన్నాయి. కానీ సహజంగానే వైసీపీకి ఈ కష్ట సమయంలో ఎమ్మెల్సీ సీటు దక్కింది కాబట్టి ఆ విజయోత్సాహం ఒక రేంజిలో ఉంటుంది. అదే జగన్ విషయంలోనూ కనిపించింది. ఆయన తాజాగా తాడేపల్లిలోని విశాఖ జిల్లా ఎలమంచిలి నియోజకవర్గ పార్టీ నేతలు ఎంపీటీసీలు, జెడ్పీటీసీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యల్ చేశారు. ఈ రోజున మననంతా ఒక త్రాటి మీదకు వచ్చాం కాబట్టే ఆయన మెడలు వంచక తప్పలేదు అని జగన్ వ్యాఖ్యానించారు. ఆయన అంటే ఇక్కడ చంద్రబాబు. సహజంగానే మనకు బలం ఉంది. ఆరు వందల చిల్లర ఓట్లు మనకు ఉన్నాయి. వారికి రెండు వందల చిల్లర ఓట్లు ఉన్నాయి. అయినా పోటీ పెట్టడం అన్యాయం కదా అని జగన్ కామెంట్స్ చేశారు. అంటే ఏదో విధంగా ప్రలోభపెట్టి గెలవాలని చూశారని కానీ మనం ఒక్కటిగా నిలబడడంతో ఇది కుదరలేదని జగన్ అన్నారు. వైసీపీ క్యాడర్ బలంగా ఉంది అన్న సంకేతాలను పంపించామని కూడా ఆయన అన్నారు. మనం ఐక్యంగా ఉండడంతో చంద్రబాబులో భయం మొదలైంది అని అన్నారు. మనం చేసిన మంచి ప్రతీ ఇంట్లో ఈ రోజుకూ ఉందని ఆయన గుర్తు చేశారు. మేనిఫెస్టోను విశ్వసనీయతతో అమలు చేశామని చెప్పారు. మనం అయిదేళ్ల పాటు ఏ నెలా క్రమం తప్పకుండా పథకాలు అమలు చేశామని అన్నారు. దాని కోసం సాకులు అయితే వెతుక్కోలేదని అన్నారు. చంద్రబాబు ఇపుడే రాష్ట్ర ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉని అని ప్రచారం చేస్తున్నారని నిజానికి వైసీపీ అధికారంలోకి వచ్చినపుడే చంద్రబాబు చేసిన అప్పులు అనేకం ఉన్నాయని వాటికి వడ్డీలు కడుతూ కూడా వైసీపీ సంక్షేమ పథకాలు అమలు చేసిందని జగన్ వివరించారు. ఆ సమయంలోనే కరోనా లాంటి ప్రపంచ విపత్తు కూడా వచ్చిందని అన్నారు దాంతో ఒక్కసారిగా ఖర్చు పెరిగిందని అన్నారు. అయినా సరే ఎలాంటి శ్వేతపత్రాలు వైసీపీ ప్రభుత్వం రిలీజ్ చేయలేదని పథకాలను ఎగ్గొట్టే కార్యక్రమం అంతకంటే చేయలేదని ఆయన అన్నారు. ఏపీలో టీడీపీ ప్రభుత్వం మీద రెండున్నర నెలల వ్యవధిలోనే తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఇది గతంలో ఎపుడూ చూడనిది అని జగన్ అన్నారు. ఈ రోజుకు జగన్ సీఎం గా ఉంటే ప్రతీ ఇంటికీ పథకాలు వచ్చేవి అన్న మాటలు జనం నుంచి వినిపిస్తున్నాయని జగన్ అన్నారు. ప్రతీ ప్రభుత్వ పాఠశాలలో టోఫెల్ పీరియడ్ ని ఎత్తేశారని, ఇంగ్లీష్ మీడియం కూడా నడుస్తుంది అన్న ఆశ లేదని అన్నారు. మధ్యాహ్న భోజన పథకం ప్రశ్నార్థకం అయింది అని జగన్ చెప్పారు. వైద్య ఆరోగ్య రంగం పూర్తిగా దెబ్బ తిందని ఆరోగ్యశ్రీ బకాయిలు 1800 కోట్ల పై దాటాయని ఆయన అన్నారు. రైతులను మళ్లీ క్యూ లైన్లలో నిలబెడుతున్నారని, విత్తనాల కోసం ఈ క్రాప్ ని పక్కన పెట్టారని ఉచిత పంటల బీమా పథకాన్ని వదిలేశారని బియ్యానికి డోర్ డెలివరీ లేదని అన్నారు. ఇక పథకాలు కాదు కదా ప్రతీ పని కోసం తెలుగుదేశం నాయకుల చుట్టూ జన్మ భూమి కమిటీల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులను తెస్తున్నారని అన్నారు. మొత్తం మీద ఒక వైపు చంద్రబాబు ప్రభుత్వం మీద తీవ్ర వ్యతి రేకత ఉందని జగన్ అంచనా వేస్తూనే వైసీపీకి మంచి రోజులు వస్తున్నాయని అంటున్నారు. చంద్రబాబులో భయం ఉండాలంటే వైసీపీ ఐక్యంగా ఉండాలని ఆయన పార్టీ నేతలకు నొక్కి చెప్పారు.

## వైసీపీ విలీనం!

స్ట్రాటజీ. అది వారి వరకూ ఓకే. ఇక వైసీపీకి మరో శత్రువు విపక్షంలోనే ఉంది. అదే కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీకి ఏపీ చీఫ్ గా ఉన్న షర్మిల చూపు కూడా వైసీపీ మీదనే ఉంది. ఆమె అధికార కూటమి కంటే కూడా ఎక్కువగా వైసీపీనే టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ ఓటు బ్యాంక్ అంతా వైసీపీతోనే ఉంది. వైసీపీని లేకుండా చేస్తేనే ఏపీలో కాంగ్రెస్ నిలబడేది. దాంతో వైఎస్సార్ వారసురాలిగా షర్మిలకు రాజకీయంగా అవకాశాలు లభించేది. దాంతో ఎన్నికల ముందు మాత్రమే కాదు, ఎన్నికల తరువాత కూడా షర్మిల వైసీపీ మీదనే తన అస్త్రాలను ఎక్కు పెడుతున్నారు. తాజాగా ఢిల్లీలో జరిగిన ఏఐసీసీ కీలక సమావేశంలో పాల్గొని ఏపీకి వచ్చిన షర్మిల ప్రెస్ మీట్ లో యధాప్రకారం వైసీపీ మీదనే తన విమర్శలు ఎక్కుపెట్టారు. వైసీపీ కలలో కూడా తలవని మాటను ఆమె వాడి ఒక పెద్ద బాంబు పేల్చారు. ఏపీలో వైసీపీ పని అయిపోయింది అని జోస్యం కూడా చెప్పారు. వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేస్తామంటే తప్పకుండా స్వాగతిస్తామని ఆమె చెప్పడం అంటే వైసీపీకి ఆమె మరణ శాసనం రాసినట్లే అని అంటున్నారు. ఒకనాడు వైసీపీ ద్వారా రాజకీయాలకు పరిచయం అయిన షర్మిల ఇపుడు అదే పార్టీ ఏపీలో లేకుండా చేయాలని చూస్తున్నారు. సొంత అన్న పెట్టిన పార్టీ, తండ్రి పేరుతో ఉన్న పార్టీని ఏపీలో కనుమరుగు చేయడానికి ఆమె తన శక్తియుక్తులను మొత్తం వెచ్చిస్తున్నారు అని అంటున్నారు. ఆమె వైసీపీ మీద ఏ స్థాయిలో విమర్శలు చేశారు అంటే జగన్ ఇక ఎప్పటికీ ఏపీకి సీఎం కాలేరని కూడా కఠినమైన జోస్యం చెప్పారు. అంటే జగన్ కి ఒకే ఒక్క చాన్స్ ఏపీ ప్రజలు ఇచ్చారని టీడీపీ అంటున్న తీరులోనే ఆమె కూడా అంచనా కడుతున్నారన్న మాట. ఏపీలో వైసీపీకి భవిష్యత్తు లేదని ఆమె విశ్లేషిస్తున్నారు. అంతే కాదు వైసీపీకి ఇక విజయాలు ఏ విధంగానూ దక్కవని అంటున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా ఉప ఎన్నికల్లో వైసీపీకి విజయం దక్కబోతోంది. దాని మీద కూడా ఆమె సెటైర్లు పేల్చారు. ఆ ఒక్క ఎమ్మెల్సీ సీటుతో పండుగ చేసుకోమని ఆమె ఎద్దేవా చేశారు. ఇక వైసీపీని ఆమె ఒక పిల్ల కాలువతో పోల్చారు. వైసీపీని కాంగ్రెస్ లో విలీనం చేస్తారు అని ఒక వైపు ప్రచారం సాగుతున్న వేళ షర్మిల దానిని తాము స్వాగతిస్తున్నామని చెప్పరు పిల్ల కాలువలు అన్నీ సముద్రంలో కలిసి తీరాల్సిందే అని ఆమె అన్నరు. వారు కాంగ్రెస్ తో కలుస్తామంటే తప్పకుండా స్వాగతిస్తామని అన్నారు. మరో వైపు చూస్తే వైసీపీ చీఫ్ జగన్ తో కాంగ్రెస్ పెద్దలు చర్చలు జరుపుతున్న విషయాలను ఆమె కొట్టిపారేశారు.

## మనోభావాలు దెబ్బ తింటున్నాయా ?

ఆవేదన వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్ల భవనాల మీద చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ ఫోటో కూడా ఉండాల్సిందే అని వారు కోరుతున్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయి పైగా పిఠాపురం ఎమ్మెల్యే అని అంటున్నారు. ఏపీ వ్యాప్తంగా కాకపోయినా పిఠాపురం వరకూ అయినా పవన్ బొమ్మ పెడితే తప్పేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఇది డిమాండ్ కాదు రిక్వెస్ట్ అని చెబుతూనే పవన్ బొమ్మ ఉండాల్సిందే అని కోరుతున్నారు పవన్ కళ్యాణ్ ని రెండున్నర లక్షల మంది పిఠాపురం ఓటర్లు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నారని గుర్తు చేశారు. ప్రోటోకాల్ ప్రకారం అయినా పవన్ ఫోటో ఉండాలని వారు అంటున్నారు. ఈ విషయంలో జనసేన పార్టీ పరంగా కాకుండా జనసైనికులుగా తాము కోరుతున్నామని వారు అంటున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఫోటోలు పెట్టించుకోవడం, తన పేర్లు రాయించుకోవడం అసలు ఇష్టం ఉండదని వారు అంటున్నారు. కానీ అభిమానులుగా తాము మాత్రం ఎంతో మధన పడుతున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కార్యక్రమం కాబట్టే పవన్ ఫోటో ఉండాలని కోరుతున్నామని వారు చెబుతున్నారు. నిజానికి ఈ భవనాల మీద డొక్కా సీతమ్మ ఫోటో ఆమె పేరు ఉండాలని వారు అన్నారు. దానిని మధ్యాహ్న భోజన పథకం కోసం పెట్టినా అన్నా క్యాంటీన్లకు కూడా ఎందుకు పెట్టకూడదని వారు ప్రశ్నించారు. ఎక్కడ అన్న దానం జరిగినా ఆ మహాతల్లిని తలచుకునేలా పేరు ఉండాలన్నదే తమ ఆలోచన అని చెప్పారు. పిఠాపురం ఎమ్మెల్యే తాలూకా అని దేశమంతా గొప్పగా చెప్పుకుంటూ పవన్ మీద అభిమానాన్ని చాటుకుంటున్న వేళ ఆయన సొంత నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ల భవనాల మీద ఫోటో ఉండకపోవడం శోచనీయం అని అన్నారు. దీని మీద తాము అన్నా క్యాంటీన్ నిర్వాహకులను అడిగామని అయితే స్టేట్ వైడ్ ఒకటే డిజైన్ ఇచ్చారని ఇది పాలసీ డెసిషన్ అని వారు చెబుతున్నారని అన్నారు. స్టేట్ వైడ్ ఒకేలా ఉంటే ఉండొచ్చు కానీ పిఠాపురంలో మాత్రం పవన్ ఫోటో పేరు ఉండకపోతే ఊరుకునేది లేదని వారు అంటున్నారు. ఈ విషయంలో వివాదం చిలికి చిలికి ఎటు వైపు దారి తీస్తుందో చూడాలని అంటున్నారు. మొత్తానికి మా మనోభావాలు దెబ్బతిన్నాయని జనసైనికులు అంటున్నారు. నిజంగా అలా జరుగుతోందా అసలు అన్నా క్యాంటీన్ల విషయంలో జనసేన పెద్దల ఆలోచనలు వారి వైఖరి ఏమిటి అన్న చర్చ కూడా సాగుతోంది.

## కోర్టు బిగ్ ట్విస్ట్ !

టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, ఆయన తనయుడు నారా లోకేశ్‌లపై తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పలుమార్లు వ్యక్తిగత దూషణలు చేశారు. ఇక గతేడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై వల్లభనేని వంశీ అనుచరులు దాడి చేశారు. కార్యాలయానికి నిప్పుపెట్టారు. అందులోని ఫర్నీచర్ ను, కార్యాలయం బయట టీడీపీ నేతల కార్లను తగులబెట్టారు. వల్లభనేని వంశీ కనుసన్నుల్లో, ఆయన ఆదేశాల మేరకే ఈ దాడి జరిగిందనే ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో టీడీపీ నేతలు నాడు పోలీసులకు ఫిర్యాదు చేసినా కేసు దాఖలు చేయలేదు. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక టీడీపీ నేతలు కేసు పెట్టారు. ఈ క్రమంలో పోలీసులు నాడు టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వైసీపీ నేతలు, కార్యకర్తలను అరెస్టు చేశారు. వీరిలో బాపులపాడు ఎంపీపీ నగేశ్ కూడా ఉన్నారు. వీరంతా వల్లభనేని వంశీ అనుచరులే కావడం గమనార్హం. ఈ క్రమంలో నిందితులంతా వల్లభనేని వంశీ ఆదేశాలతోనే తాము టీడీపీ కార్యాలయంపై దాడి చేశామని వాంగూల్మం ఇవ్వడంతో ఆయనపైన కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే వల్లభనేని వంశీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రం విడిచివెళ్లిపోయారు. ఆయన హైదరాబాద్ లో కూడా లేరని చెబుతున్నారు. దీంతో పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేసి ఆయన కోసం గాలిస్తున్నారు. మరోవైపు వల్లభనేని వంశీ తన న్యాయవాది ద్వారా హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పటికే ఈ పిటిషన్ పై పలుమార్లు వాదనలు జరిగాయి. రాజకీయ కుట్ర, వేధింపుల పర్వంలో భాగంగానే వల్లభనేని వంశీ పేరును ఈ కేసులో ఇరికించారని ఆయన తరఫున న్యాయవాది కోర్టుకు వివరించారు.

## పెట్టుబడులతో రాక !

బుధవారం సాయంత్రం కాగ్నిజెంట్ సెంటర్‌ను కూడా ఆయన ప్రారంభించారు. అయితే.. ముఖ్యమంత్రులు విదేశీ పర్యటన చేయడం కొత్త కాదు. కానీ, ఇవి సందర్భాను సారంగా ఉంటాయి. కానీ, రేవంత్‌రెడ్డి మాత్రం సందర్భాన్ని సృష్టించుకుని విదేశాలకు వెళ్లారు. పెట్టుబడులు పెట్టేవారు.. సహజంగా జూలై-సెప్టెంబరు మాసాల్లో తమ వ్యాపారాలను విస్తరిస్తారు. ఈ సమయంలో వారికి అందివచ్చిన దేశానికి వెళ్తారు. అయితే..వారు రాకముందే.. రేవంత్ మేమున్నామంటూ వారిని కలుసుకుని తెలంగాణలో ఉన్న రాజకీయ పరిస్థితులు. పెట్టుబడులకు ఉన్న సానుకూల వాతావరణం, సర్కారు తరఫున తాము అందించే సాయాలను పూస గుచ్చినట్టు వివరించారు. దీనికి తోడు రాష్ట్రంలో మారిన ప్రభుత్వ తీరు, పాలనా వ్యవహారాలను కూడా వెల్లడించారు. పలితంగా పెట్టుబడులు పెట్టేవారిని ఆయన ఆకర్షించినట్టు అయింది. ప్రస్తుతం ఉన్న అంచనాల మేరకు.. ఒక్క అమెరికా నుంచే 31 వేల కోట్లరూపాయల మేరకు పెట్టుబడులు తెలంగాణకు రానున్నాయి. ఏఐ, కంప్యూటింగ్ తదితర విభాగాల్లో అమెరికా నుంచి ఈ పెట్టుబడులు ఆశిస్తున్నారు. వాటిని కార్యరూపం దాల్చేలా కృషి చేయనున్నారు. తద్వారా.. ప్రత్యక్షంగా 30వేల ఉద్యోగాలు, దీనికి రెట్టింపు ఉపాధి లభించనుంది. ఇక, దక్షిణ కొరియాతో చేసుకున్న ఒప్పందాల మేరకు.. హైదరాబాద్‌లో టీవీల కర్మాగారం, సెల్‌ఫోన్ల విడిభాగాల తయారీ , బ్యాటరీ తయారీ కేంద్రాలకు అంగీకరించినట్టు తెలిసింది.

## ఎడిటర్ వాయిస్

### ఖరీదైన న్యాయ వ్యవహారం!

అందరూ సమానమని, అందరికీ న్యాయం పొందే ప్రాథమిక హక్కు ఉందని భారత రాజ్యాంగంలో స్పష్టంగా ఉన్నది. అయితే ఆర్థిక అసమానతలు, కుల వివక్ష, పేదరికం, నిరక్షరాస్యత, అధిక జనాభా, నిరుద్యోగ సమస్యల కారణంగా పేదలకు న్యాయం సత్వరం అందడం లేదని చరిత్ర చెబుతున్న వాస్తవం. ప్రముఖ లాయర్లు రూ.10 లక్షల నుంచి రూ. 20 లక్షల వరకు ఫీజు వసూలు చేస్తున్నారని గతంలో కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పని చేసిన కిరణ్ రిజిజు అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ప్రధాన నగరాల్లో ప్రత్యేకంగా 'లా ఫిమ్స్' ఏర్పాటు చేస్తున్నారు. న్యాయవాద వృత్తిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. దీనిపై రిటైర్డ్ జస్టిస్ ఎన్వీ రమణ ఓ ప్రోగ్రామ్‌లో స్పందించారు. లాయర్లకు కొత్త కంపెనీలు అవకాశాలు కల్పిస్తున్నాయని, లా కంపెనీలు రావడం వల్ల యువకులు ఈ ప్రొఫెషన్‌లోకి వస్తున్నారని అన్నారు. కానీ దీని వల్ల సామాన్యులకు న్యాయం దూరం అవుతోందని, వాళ్లు ఆ కార్పొరేట్ ఫీజులు భరించలేరని పేర్కొన్నారు. న్యాయస్థానాల ద్వారా న్యాయం పొందడం ప్రస్తుతం ఖరీదైన వ్యవహారంగా మారింది. కోర్టు రుసుము, న్యాయవాది ఫీజు, ఇతర ఖర్చులను భరించాల్సి ఉంటుంది. దీంతో తనకు జరిగిన అన్యాయంపై న్యాయస్థానాల ద్వారా పరిష్కారం పొందడం పేద ప్రజలకు సాధ్యం కావడం లేదు. దేశ జనాభాలో అధిక శాతం మంది పేదరికంలో జీవిస్తున్నారు. అంతేకాకుండా వారికి కోర్టు విధానాలపై సరైన అవగాహన ఉండడం లేదు. కోర్టులు, కేసులు అనగానే భయాందోళనకు గురికావాల్సిన స్థితి. దీంతో న్యాయం అందని ద్రాక్షలా మారింది. న్యాయం ఆలస్యం కావడం కూడా ఒక శిక్షేనని గుర్తించాల్సిన అవసరముంది. పెద్దలకు ఒక సమస్య చిన్నగానే కనిపించినా.. అది పేదలకు పెద్ద సమస్యేననే విషయాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరముంది. లాయర్‌ను పెట్టుకునే ఆర్థిక స్తోమత లేని వారికి ప్రభుత్వమే ఉచితంగా న్యాయ సహాయం అందిస్తుంది. దీని కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పని చేస్తుంది. అయితే దీనిపై సామాన్య ప్రజలకు పూర్తి స్థాయి అవగాహన ఉండడం లేదు. పరిమితి లోపు వార్షికాదాయం ఉన్న వారు ఈ సంస్థ ద్వారా కింది స్థాయి కోర్టు నుంచీ సుప్రీం కోర్టు వరకు తమ కేసులు వాదించుకోవడానికి ఉచితంగా న్యాయ సహాయం పొందే వీలుంది. మహిళలు తమ వార్షికా దాయంతో సంబంధం లేకుండా ఎవరైనా సరే ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చు. ఇక్కడ దరఖాస్తు చేసుకుంటే.. అన్నీ పరిశీలించాక.. సంస్థ కేసును వాదించడానికి ఒక లాయర్‌ను నియమిస్తుంది. కోర్టు ఫీజులు, సాక్షులకు సంబంధించిన వ్యయాలు, ఆ కేసుకు సంబంధించి మరే ఇతరత్రా సమంజసమైన ఖర్చులు భరిస్తుంది. అప్పీలు మెమో, అభ్యర్థనలు, కేసుకు సంబంధించిన డాక్యుమెంట్ల అనువాదం, అచ్చువేయడం తదితర పనులకు సాయం చేస్తుంది. కేసు విచారణకు సంబంధించి అవసరమైన ఇతర కేసులకు సంబంధించి తీర్పుల కాపీలు, ఉత్తర్వులు, సాక్ష్యాలకు సంబంధించి నోట్స్ ఇతరత్రా పత్రాలను సిద్ధం చేసి సమకూర్చి పెడుతుంది. ఉచిత న్యాయ సేవలు పొందాలనుకునేవారు తమ కేసు ఏ కోర్టు పరిధిలోకి వస్తుందో తెలుసుకుని అక్కడి న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లోనూ దరఖాస్తు చేసుకునే వీలుంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# రష్యా సైనిక చర్యకు 900 రోజులు

**రష్యా ప్రభుత్వం అక్కడి జనాభాను ఇతర ప్రాంతాలకు తరలించింది. ఇప్పటి వరకు ఆత్మరక్షణకే పరిమితమైన ఉక్రెయిన్ తన బలాలన్నింటినీ కూడగట్టుకొని ఈ దాడి ద్వారా సాధించేదేమిటి అన్నది ఒక ప్రశ్న. ఈ పరిణామం సంక్షోభ తీరుతెన్నులనే మార్చివేసిందా అన్న రీతిలో మథనం జరుగుతోంది. ఆ ప్రాంతానికి పెద్ద ఎత్తున సిబ్బందిని, సాయుధ వాహనాలను తరలిస్తున్నట్లు రష్యా మిలిటరీ ప్రకటించింది. నలభై కిలోమీటర్ల వెడల్పున పన్నెండు కిలోమీటర్ల మేరకు ఉక్రెయిన్ సేనలు చొచ్చుకొని వచ్చాయని 28 జనావాసాలు ఆ ప్రాంతంలో ఉన్నట్లు మొత్తం లక్షా 80 వేల మంది పౌరులకు గాను లక్షా 21 వేల మందిని వేరే ప్రాంతాలకు తరలించినట్లు కురుస్క్ గవర్నర్ సోమవారం నాడు ప్రకటించాడు.**

ఉక్రెయిన్ సేనల నష్టాలు పెరుగుతున్నాయని, పోరుకు సిద్ధంగా ఉన్న దళాలన్నింటినీ జెలెన్‌స్కీ సరిహద్దులకు తరలిస్తున్నాడని, తగిన శాస్తి అనుభవిస్తారని పుతిన్ టీవీ ప్రసంగంలో చెప్పాడు. అయితే కురుస్క్ ప్రాంతానికి ఆనుకొని ఉన్న ఉక్రెయిన్ భూభాగంలో ఉన్న జనాన్ని కూడా వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరోవైపున ఉక్రెయిన్‌పై రష్యా దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తమకు పూర్తి స్థాయిలో గగనతల రక్షణ వ్యవస్థలను అందించాలని మిత్ర దేశాలకు జెలెన్‌స్కీ విజ్ఞప్తి చేశాడు. పోరు దీర్ఘకాలం సాగుతుందని, కష్టతరంగా ఉంటుందని ఉక్రెయిన్ మాజీ మిలిటరీ అధికారి ఒకరు చెప్పారు. సైనిక చర్య ప్రారంభమైన తరువాత తమ గడ్డపై కొన్ని సందర్భాల్లో ఎదురుదాడులు చేసినా రష్యా భూభాగంపై దాడికి దిగటం ఇదే ప్రథమం. ఇప్పటికే ఉక్రెయిన్‌లోని ఐదో వంతు ప్రాంతం రష్యా లేదా దాని అనుకూల శక్తుల ఆధీనంలో ఉంది. దాన్ని విడిపించుకొనేందుకు




ఇప్పటి వరకు చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. మెల్లమెల్లగా కొత్త ప్రాంతాలను రష్యా తన ఆధీనంలోకి తెచ్చుకుంటున్నది. ఉక్రెయిన్ మౌలిక సదుపాయాలను దెబ్బ తీసి వెన్ను విరుస్తున్నది. అమెరికా, ఇతర నాటో దేశాలు అందిస్తున్న వందల కోట్ల డాలర్లు, టన్నుల కొద్దీ ఆయుధాలు దేనికీ కొరగాకుండా పోతున్నాయి. ఆగస్టు ఐదవ తేదీ నుంచి జెలెన్‌స్కీ సేనలు దాడులను ప్రారంభించినప్పటికీ రష్యన్లు ఏం చేస్తున్నారన్నది ప్రశ్న. వ్యూహాత్మకంగా రానిచ్చారా, పసిగట్టలేకపోయారా లేక తగిన సన్నాహాలు లేవా? బాగా లోపలకు రానిచ్చి చుట్టుముట్టాలన్న ఎత్తుగడ కూడా ఉందంటున్నారు. రష్యా-ఉక్రెయిన్ మధ్య 1,974కిలో మీటర్ల భూ, 321కిలో మీటర్ల సముద్ర సరిహద్దు ఉంది. ఇంత పొడువునా సేనలను మోహరించటం ఏ దేశానికీ సాధ్యం కాదు. ఈ కారణంగానే కేంద్రీకరణ తక్కువగా ఉన్న కురుస్క్ ప్రాంతాన్ని ఉక్రెయిన్ ఎంచుకున్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రాంతం మాస్కోకు 530 కిలోమీటర్ల దూరంలో ఉంది. అక్కడ రష్యా నుంచి ఐరోపాకు సరఫరా చేసే సుదర్శా సహజవాయు పంప్ స్టేషన్ తప్ప ఇతరంగా ముఖ్యమైనవేవీ లేవు. దాన్ని ముట్టడించేందుకు ఉక్రెయిన్ చూస్తున్నది. తాజా దాడి రష్యాతో బేరసారాలాడేందుకు జెలెన్‌స్కీ వేసిన ఎత్తుగడగా కూడా కొందరు వర్ణిస్తున్నారు. సోమవారం నాడు పుతిన్ కూడా అదే చెప్పాడు. శాంతి చర్చలు జరిగే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో తన పశ్చిమ దేశాల యజమానుల సాయంతో పరిస్థితిని మెరుగుపరచుకొనే ఎత్తుగడ ఇది అన్నాడు. ఒకవేళ ఉక్రెయిన్ పరాభవం పాలైతే దానికి కొత్తగా పోయేదేమీ లేదు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత ఐరోపా గడ్డ మీద 900 రోజుల పాటు సాగిన మిలిటరీ చర్య లేదా యుద్ధం ఇది తప్ప మరొకటి లేదు. రష్యాను ఓడించేందుకు మనమెందుకు ఉక్రెయిన్‌కు సాయం చేయాలి, దాని వలన మనకొచ్చే లాభం ఏమిటన్న ప్రశ్న అమెరికాలో తలెత్తుతున్నది. నవంబరులో జరిగే అధ్యక్ష, ఇతర ఎన్నికల్లో ఈ అంశాన్ని ముందుకు తెచ్చి లబ్ధి పొందేందుకు రిపబ్లికన్లు, డెమోక్రాట్లు ప్రయత్నిస్తున్నారు. ట్రంపు గెలిస్తే తాము మునిగినట్లే అని ఉక్రెయిన్ భయపడుతున్నది. డెమోక్రాట్లు గెలిచినా ఎంత మేరకు, ఎంతకాలం మద్దతు ఇస్తారన్నది సందేహమే. ఉక్రెయిన్ నాటోలో చేరకూడదన్నది రష్యా ప్రధానమైన షరతు. దానికి అమెరికా, ఇతర నాటో దేశాలు ససేమిరా అంటున్నాయి. రష్యా సైనిక చర్య వెనుక ఉన్న కీలక అంశమిదే. క్రిమియాతో పాటు స్వాతంత్ర్యం ప్రకటించుకున్న, రష్యా ప్రభావంలో ఉన్న ప్రాంతాలన్నింటినీ తమకు అప్పగించి సార్వభౌమత్వానికి హామీ ఇవ్వాలని ఉక్రెయిన్ కోరుతున్నది. యుద్ధ సమయంలో శత్రు సంహరణ కంటే ముందు నిజం చచ్చిపోతుంది. రష్యా మిలిటరీ చర్య ప్రారంభించిన నాటి నుంచి పశ్చిమ దేశాల మీడియా ప్రచారం అంతా పుతిన్ సేనల ఓటమి ఈ క్షణమో మరో క్షణంలోనో జరగబోతోందని గత 900 రోజులుగా చెబుతూనే ఉంది. అదే మాదిరి పుతిన్ కూడా కొద్ది రోజుల్లోనే జెలెన్‌స్కీని తన కాళ్ల దగ్గరకు రప్పించుకుంటానని చెప్పాడు. రెండూ జరగలేదు. దాడుల పద్ధతులు, ఎత్తుగడలూ మారాయి. ఇంతవరకు ఎటువైపు ఎంత మంది మరణించిందీ ఎవరూ నిజం చెప్పటం లేదు. ఉద్రిక్తతలు సడలటానికి మూడు సూత్రాలను పాటించాలని ఈ వివాదంలో తటస్థంగా ఉన్న చైనా సూచించింది. యుద్ధ రంగాన్ని విస్తరించకుండా, పోరు మరింతగా దిగజారకుండా చూడటంతో పాటు ఏ పక్షమూ మంటను ఎగదోయవద్దని పేర్కొన్నది.

### 78వ స్వాతంత్ర్య దినోత్సవ

# వేడుకలకు సర్వం సంసిద్ధం

**జిల్లాలో ఘనంగా హర్ ఘర్ తిరంఘు కార్యక్రమం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి**





**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అన్నారు. బుధవారం కాకినాడ పోలీస్ పేరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో కాకినాడ జేఎన్టీయూ అతిథి గృహం, రంగరాయ వైద్య కళాశాలలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ ను జిల్లా కలెక్టర్, ఎస్పీ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాలు, ముఖ్య కూడలిలలో ఘనంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రతి ఇంటి వద్ద జాతీయ జెండా ఎగువేయాలని తెలిపారు. గురువారం కాకినాడలో జరిగే 78వ



స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణం, అడవులు, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జాతీయ పతాకాన్ని ఉదయం 9:00 గంటలకు ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరిస్తారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన దృష్టిలో ఉంచుకుని పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలీసు పేరేడ్ మైదానంలో జరుగుచున్న ఏర్పాట్లు పూర్తి అయ్యాయని, పోలీస్ పెరేడ్ మైదానంలో ప్రధాన స్టేజ్ అలంకారణ, అతిథులు కుర్చునే ప్రదేశం, స్టాల్స్ ఏర్పాట్లలో ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఎండవేడిమి ఎక్కువగా ఉన్న దృష్ట్యా అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేయవలసినదిగా అధికారులకు కోరారు. విద్యార్థినీ విద్యార్థులు ఎండలోనే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించవలసి ఉన్నందున తగిన మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ స్టాల్ లో ప్రాథమిక చికిత్స సౌకర్యాలతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. వివిధ శాఖలు ఏర్పాటు చేసే శకటాలు విద్యార్థినీ విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా ఉండేట్లుగా తయారు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, డీఎంహెచ్ఓ డా.జే.నరసింహ నాయక్, డీఎస్పీ డా.కె.హనుమంతురావు, రోడ్డు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్త్ వాయిస్



### బేబీ పొటాటో మంచూరియా..!!

కావాల్సిన పదార్థాలు:
బేబి మంచూరియా- 14
కార్న్ ఫ్లోర్ - 3టేబుల్ స్పూన్స్
మైదా- 2 టేబుల్ స్పూన్స్
మిరియాల పొడి- 1 టీ స్పూన్
వెల్లుల్లి పేస్ట్ - 1 టీస్పూన్
కారం- 1 టీస్పూన్
ఉప్పు- రుచికి సరిపడా
సోయా సాస్- 1 టేబుల్ స్పూన్
వెనిగర్ - సగం టేబుల్ స్పూన్
చిల్లీసాస్ - 1 టేబుల్ స్పూన్
కొత్తిమీర -తరుగు

తయారీ విధానం:
ముందుగా బంగాళదుంపలను ఉడికించాలి. కార్న్ ఫ్లోర్ నీళ్లు పోసి పేస్టులా చేయాలి. మరొక బౌల్లో మంచూరియన్ కోసం ఇంగ్రిడియంట్స్ అన్ని వేసి కలపాలి. తర్వాత బంగాళదుంపలను సగానికి కట్ చేసి పిండిలో వేసి కలపాలి. నూనెలో వేయించి పక్కన పెట్టుకోవాలి. మరొక బాణాలిలో కొంచెం నూవే సి అందులో మంచూరియ కోసం పై పదార్థాలన్నీ అందులో వేసి రెండు నిమిషాలు ఉడకనివ్వాలి. ఇప్పుడు అందులో వెనిగల్ వేసి మరో రెండు నిమిషాలు ఉంచాలి. ఇందులో బంగాళదుంపలు వేసి మిక్స్ చేయాలి. మంచూరియన్ రెడీ. దానిపై కొత్తిమీర తరుగు వేయాలి.

## భక్తి వాయిస్

# వరాల లక్ష్మి వరలక్ష్మి వ్రత విధానం

సౌభాగ్యాన్ని, సిరి సంపదలను,వివేకంతో కూడిన జ్ఞానాన్ని కలిగించి శ్రేష్టమైన సంపూర్ణమైన జీవితాన్ని ప్రసాదించే వర మహాలక్ష్మి వరలక్ష్మి. స్త్రీలకు పవిత్రతకు శక్తిని సమకూర్చి ఓపికను, ఒద్దికను ప్రసాదిస్తుంది జగజ్జనని. తెలుగు వారు ఎంతో ప్రత్యేకంగా జరుపుకునే వ్రతం వరలక్ష్మీ వ్రతం. మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన మాసం. శ్రావణ వరలక్ష్మీ వ్రతం శ్రావణ శుద్ధ పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం చేసుకుంటారు. ఈ రోజు ఎంతో మహిళలు భక్తి శ్రద్ధలతో లక్ష్మీదేవిని పూజిస్తారు. ఈ రోజు లక్ష్మీదేవికి పూజిస్తే అష్ట ఐశ్వర్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఈ రోజు కుదరని వారు శ్రావణమాసంలో తర్వాత వచ్చే వారాల్లోనూ చేసుకోవచ్చు. శ్రావణ వరలక్ష్మి పూజ కొత్త నగతో చేయాలనేది



నియమం.అందుకే నవ వధువులకు అత్తింటి వారు నగలు పెడతారు. ముత్తయిదువులు లక్ష్మీరూపులకు పూజ చేసి మంగళసూత్రంలో కట్టుకుంటారు. తర్వాత ఆ బంగారమే భవిష్యత్తు తరాలకు మదుపు అవుతుంది.

శ్రీహరికి ఇష్టమైన, పైగా విష్ణువు జన్మనక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతాన్ని చేస్తే విశేష ఫలితాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. సర్వమంగళ సంప్రాప్తి కోసం, సకలాభీష్టాలకోసం, నిత్య సుమంగళిగా ఉండాలని పుణ్యస్త్రీలు ఈ వ్రతం చేస్తారు.

**వ్రత విధానం.. ?పూజ విధానం :**

ఈ పవిత్రమైన రోజున, మహిళలు త్వరగా మేల్కొని తలంటు స్నానం ఆచరిస్తారు.అమ్మవారికి తీపి పదార్థాలు, పువ్వులను సిద్ధం చేస్తారు.లక్ష్మీదేవిని ఈశాన్యదిక్కున పూజిస్తే మంచిదని చెబుతుంటారు. ఇంటి ఈశాన్యభాగంలో ముగ్గులు వేసి పూజకు స్థలాన్ని సిద్ధం చేసుకోవాలి.పీట మీద నూతన తెల్లటి వస్త్రాన్ని పరవాలి. ఆ తెల్లటి వస్త్రం మీద బియ్యం పోసి.. దాని మీద కలశాన్ని ప్రతిష్టించాలి. కలశపు చెంబుకి పసుపు కుంకుమలు అద్ది, దాని మీద కొబ్బరికాయను ఉంచాలి. కొబ్బరికాయ మీద పసుపు ముద్దతో అమ్మవారి మొహాన్ని తీర్చిదిద్దితే ఇంకా మంచిది. కొబ్బరికాయంతో పాటుగా కలశం మీద మామిడి ఆకులను ఉంచడమూ శుభసూచకమేనని పెద్దలు చెబుతుంటారు.ఈ పూజ ఆచరించే మహిళలు ఆ రోజున కొన్ని ఆహార పదర్థాలను తినరు. ప్రాంతాన్ని బట్టి ఇది మారుతుంది.ఆ ముగ్గుల మీద పసుపు, ముగ్గు బొట్లు పెట్టిన పీటని ఏర్పాటు చేయాలి.

**తోరగ్రంథి పూజ చేసి :** తోరం ధరించిన అనంతరం వరలక్ష్మి వ్రత కథ చెప్పుకుని లక్ష్మీదేవిని పూజించాలి.అనంతరం పిండివంటలను నైవేద్యంగా సమర్పించాలి. వాయినంగా నానబెట్టిన శనగలు పంచిపెట్టాలి.పూజ మరుసటి రోజు కలషం లోని నీళు ఇంటి చుట్టూ చల్లాలి. కలషం కింద ఉంచిన బియ్యంతో అన్నం వండుకుని ప్రసాదంగా స్వీకరించవచ్చు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...






# బాలికను రక్షిద్దాం.. బాలికను చదివిద్దాం



మహిళలను గౌరవించడం ఇంటి నుంచే ప్రారంభం కావాలి

మహిళా గౌరవ ఉన్న సమాజం ఆర్థిక పురోభివృద్ధి చెందుతుంది

జిల్లాలోని ప్రతి అంగన్వాడి కేంద్రానికి ఇండక్షన్ స్టావ్‌లను అందజేస్తా

మహిళల కొరకు ప్రవేశపెట్టే కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బేటి బచావో బేటి బడావో జిల్లా స్థాయి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ. దగ్గుబాటి పురందేశ్వరి









**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మహిళలను గౌరవించడం ఇంటి నుంచే ప్రారంభం కావాలని, మహిళా గౌరవ ఉన్న సమాజం ఆర్థిక పురోభివృద్ధి చెందుతుందని పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. బుధవారం స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన బేటి బచావో బేటి బడావో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పార్లమెంటు సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు,రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చియ్యచౌదరి, ఐసిడిఎస్ పిడి విజయ కుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ సమాజంలో మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడిన దేశం ఆర్థిక అభివృద్ధి దిశగా కొనసాగుతుందన్నారు. “ఎక్కడ మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు నడియాడతారని” ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సంరక్షణ కొరకు పి సి పి ఎన్ డి టి యాక్ట్,వరకట్న నిషేధం, గృహింస చట్టం వంటి అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లడం, వారి సంరక్షణ కొరకు చట్టాలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. సమాజంలో మహిళల పట్ల ఉన్న రుగ్మతులను పోగొట్టాలని లక్ష్యంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ ‘మన్ కీ బాత్’ కార్యక్రమాన్ని 2014 అక్టోబర్ 3వ తేదీన ప్రారంభించడం జరిగిందన్నారు.మొగలలు దండెత్తిన అనంతరం దేశంలో సమాజంలో మార్పులు వచ్చాయని అప్పటినుంచి మహిళలు వంటింటికే పరిమితం కావాల్సి వచ్చిందని ఆమె అన్నారు. సమాజంలో మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను నుంచి చట్టాలు ద్వారా సంరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఆడపిల్లలను పరిరక్షించడమే కాకుండా మన ఇంటిలో ఉన్న మగ పిల్లలను కూడా స్త్రీల పట్ల వాటి ప్రవర్తన గూర్చి తెలియజేసి వారిలో చైతన్యం తీసుకురావాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ఆమె అన్నారు.గర్భిణీ స్త్రీలు ప్రభుత్వాసుపత్రిలో చేరిన యెడల వారికి 6వేల రూపాయలు తక్షణమే పౌష్టికాహారం కోసం అందించడం జరుగుతుందన్నారు. ఇంద్రధనస్సు పథకం కింద చంటి పిల్లలకు ఉచిత వ్యాక్సిన్ ఇవ్వటం జరుగుతుందని ఆయన అన్నారు.ఆవాస్ యోజన పథకం కింద నాలుగు కోట్ల లబ్ధిదారుల్లో 60శాతం మహిళకే కేటాయించడం జరిగిందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశం 11వ స్థానం నుంచి 5వ స్థానానికి చేరుతుందని త్వరలో మూడో స్థానానికి చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజం, ఆరోగ్యవంతమైన భారతదేశం కొరకు ఐసిడిఎస్ కార్యకర్తలు, ఆశ వర్కర్లు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు. జిల్లాలో 1556 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయని ఈ కేంద్రాలు ఎన్నింటికి త్వరలో ఇండక్షన్ స్టావ్ లను అందజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో అనే కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో ఒక వేడుకగా నిర్వహించు కుంటున్నామన్నారు. సమాజంలో ఆడపిల్లల శాతం రోజు రోజుకి తగ్గిపోతుందని ఆడపిల్లల జననాల శాతాన్ని పెంచేందుకుగాను చట్టపరమైన నియమాలను పాటించాలని ఆమె అన్నారు. సమాజంలో చిన్నపిల్లల పై జరుగుతున్న అత్యాచారాల వలన ఫోక్సాక్ట్ కేసులు ఎక్కువగా నమోదు అవుతున్నాయని వీటిని అరికట్టడం లో జిల్లా యంత్రాంతంగా మరింత కృషి చేయాలన్నారు. సమాజంలో స్త్రీలను గౌరవించడం అనేది ఇంటిలోని మగ పిల్లలకు వారి పట్ల ప్రవర్తించే విధానంపై వారిని చైతన్యవంతులను చేయవలసిన బాధ్యత ప్రతి తల్లిదండ్రులపై ఉన్నదన్నారు. చిన్న పిల్లలు స్త్రీలపై నమోదవుతున్న కేసులు విషయంలో పోలీస్ శాఖ వారు చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకొని క్రైమ్ రేటు తగ్గే విధంగా కృషి చేయాలని సూచించారు. స్త్రీలు అవకాశాలు అందిపుచ్చుకోవడమే కాక వారు పూర్తిస్థాయిలో విజయం సాధించేందుకుగాను కుటుంబ సభ్యులే వారికి ప్రోత్సహించి వెన్నుదన్నుగా ఉండాలన్నారు. సమాజంలోని మగ పిల్లల ప్రవర్తన తీరులో మార్పు వచ్చే విధంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారిని చైతన్య పరచాలని కలెక్టర్ పేర్కొన్నారు. సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం అనేది మన ఇంటి వద్ద నుంచి ప్రారంభించాలన్నారు. మన ఇంటిలోని మన అమ్మను, చెల్లిని, అక్కను, మనం ఎంత బాగా గౌరవిస్తామో సమాజంలోని ఇతర స్త్రీల పట్ల కూడా అదే సోదరుభావం కలిగి ఉంటామని కనుక ప్రతి తల్లి తండ్రి తమ మగ పిల్లలకు పిన్న వయసు నుంచే స్త్రీ పట్ల మంచి ఆలోచన సదుద్దేశం కలిగే విధంగా పిల్లలు తీర్చిదిద్దాలని కోరారు. వ్యవస్థలను నడపడంలో స్త్రీకు ఎంతో ప్రాముఖ్యత ఉన్నదన్నారు. దీనిలో భాగంగానే రాజమహేంద్రవరంలో కూటమి ప్రభుత్వం తరపున మీ భద్రత మా బాధ్యత “అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని స్త్రీలపై ఎక్కడైనా దాడి గాని విమర్శలు గాని చేస్తే అట్టివారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా కృషి చేస్తామన్నారు. రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో ముందంజలో ఉండే విధంగా వారి ఆర్థికంగానూ సామాజికంగానూ బలపడే విధంగా ప్రభుత్వం వారికి అన్ని అవకాశాలు కల్పిస్తుందని వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. స్త్రీలు రాబోయే తరాలు ఆర్థికంగా బలోపేతం కావాలంటే వారు మరింత శక్తివంతంగా తయారు కావాలని అందుకు సమాజంలో ఎటువంటి ఒడిదుడుకులనైనా ఎదుర్కొనే విధంగా ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన అన్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ మాట్లాడుతూ ఆడపిల్లలేని ఇల్లు పువ్వులేని కొమ్మతో సమానమన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లల పట్ల అసమానతలు తొలగించేందుకుగాను దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ ఆడపిల్లల సంరక్షణ- వారిది చదివించడం అనే బృహత్తర కార్యక్రమం కింద బేటి బచావో బేటి బడావో అనే గొప్ప కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చియ్య చౌదరి గర్భిణీ స్త్రీలకు చీర, గాజులు, అందించి శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించి సుఖప్రసవం జరగాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పడాల వీరభద్రరావు రచించిన “అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర” పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. విజయ కుమారి, మున్సిపల్ అదనప కమిషనర్ పియం సత్యవేణి,డిఆర్డిఏ పిడి ఎన్ వి ఎస్ మూర్తి,డిఇఓ వాసుదేవరావు, స్టేట్ చైల్డ్ రైట్స్ కమిషన్ నెంబర్ ఆదిలక్ష్మి, స్థానిక నాయకులు, అధికారులు, మహిళలుతదితరులు పాల్గొన్నారు.

## గోదావరీ పుష్కర్ ఘట్‌లో వేడుకగా
# గోదావరి హారతి, జెండా పండగ ప్రదర్శన





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** అజాధికా అమృత్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ జెండా కార్యక్రమంలో భాగంగా గోదావరీ నది ఒడ్డున గోదావరీ హారతి కార్యక్రమం, జాతీయ జెండా పండుగలో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పాల్గొన్నారు. అజాధికా అమృత్ ఉత్సవ్ వేడుకల్లో భాగంగా బుధవారం పర్యాటక, దేవదాయ , మత్స్య శాఖ, ఆర్ ఎం సీ అధ్వర్యంలో పుష్కరఘట్ వద్ద సాంస్కృతిక, ఆధ్యాత్మిక, జాతీయ జెండా ప్రదర్శన, మత్స్య కారులు ప్రదర్శన లు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో గోదావరీ హారతి కార్యక్రమం కు మరింత శోభ చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజమహేంద్రవరం నగరానికి గోదావరీ హారతులు ఒక ప్రత్యేకతను సంతరించుకునేలా రూపుద్దిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు.గోదావరీ పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.

**గోదావరీ హారతులు :** దూప హారతి, ఏక హారతి, నేత్ర హారతి, బిల్వ హారతి , నాగ హారతి, పంచ హారతి, ముత్య హారతి, నంది హారతి, సింహ హారతి, రుద్ర హారతి, చక్ర హారతి, కుంభ హారతి, కర్పూర హారతి, నక్షత్ర హారతి లు పండితులు అత్యంత శోభాయమానంగా, భక్తి ప్రపత్తులతో హారతులు సమర్పించారు. చిన్నారులు జాతీయ భావం తో కూడిన నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది. హారతులు అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు. అనంతరం మత్స్య కారులతో, నృత్య కళాకారులు లతో కలిసి జెండా ప్రదర్శన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.



## శ్రీ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో 150 అడుగుల
# జాతీయ జెండాతో భారీ ర్యాలీ



**ఏలేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు మండలం ఒమ్మంగి, రాచపల్లి శ్రీ భారతి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుంకర వీరబాబు ఆధ్వర్యంలో శ్రీ భారతి విద్యార్థినీ విద్యార్థులు వినూత్నంగా 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 150 అడుగుల జాతీయ జెండాతో ఒమ్మంగి, రాచపల్లి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు గ్రామ పురవీధుల్లో హర్ ఘర్ తిరంగా,జై భారత్ జై జై భారత్ అంటూ ర్యాలీ చేపట్టారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుంకర వీరబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. అలాగే గ్రామంలో ఉన్న పలు కూడలిలో ఆయన ప్రసంగించి స్వాతంత్రయోద్యమ కాలం నాటి పరిస్థితులను,నేటి పరిస్థితులను ప్రజలకు వివరించి,ఎందరో మహానుభావుల పోరాటాల ఫలితంతో మనకు స్వాతంత్ర్యం సిద్ధించిందని,వారి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామిశెట్టి బులిరామన్న,ఏవోలు సూరిశెట్టి సత్యనారాయణ,సుంకర గంగబాబు,చెవల రాము,రామకుర్తి నాగ చిన్న,పెట్టం మూర్తి ,పొట్టి సురేష్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఈదరపల్లి గ్రామంలో అధ్వానంగా
# విద్యుత్ వీధిలైట్లు పరిస్థితి



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ :** ఈదరపల్లి పంచాయతీ దగ్గర నుంచి ఇందుపల్లి సరిహద్దు స్ట్రీట్ లైన్ లైట్లు వద్ద పిచ్చి చెట్లు మూసేసి ఉంది. లైట్లు వేసిన సరే చెట్లు మూసేయటం వల్ల వెలుగు రాక గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అసలు ఈదరపల్లి కరెంటు లైన్ మెన్ ఉన్నాడా లేడా అని ఈదరపల్లి, ఇందుపల్లి గ్రామ ప్రజలు అంటున్నారు. కరెంటు స్తంభాలకు ఇలాగా పాదుల కింద మొక్కలు పాకుతుంటే లైన్ మెన్ చూసి చూడలేనట్టు వదిలేస్తున్నారు. రోజుకి రెండు మూడుసార్లు కరెంటు తీసేస్తున్నారు. కొబ్బరిఆకులు పడ్డాయి, కొమ్మలు పడ్డాయి అంటున్నారు తప్పించి ఇలాంటి కరెంటు పోల్స్ పై పాదుల కింద పాగుతుంటే లైన్మెన్ ఏం చేస్తున్నాడు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈదరపల్లి లైన్ మెన్ శర్మ గ్రామంలో అసలు తిరుగుతున్నాడా అనేది ప్రశ్నార్థకం. ఈదరపల్లిలో సబ్ స్టేషన్ ఉండి కూడా ఈదరపల్లి గ్రామంలో గంట గంటకి కరెంటు తీసేస్తున్నారు అని గ్రామస్తులు వాపోతున్నారు. ఈదరపల్లి గ్రామంలో ఈదరపల్లి పంచాయతీ వద్ద ఉన్న కరెంటు ట్రాన్స్ఫార్మర్ పనిచేయదు. ఈదరపల్లి గ్రామంలో అడపా భోగి రాజు ఇంటి వెనక ఉన్న ట్రాన్స్ఫార్మర్ కూడా పనిచేయదు.ప్రతి చిన్న విషయానికి కరెంటు తీసేస్తూ ఉంటారు. దీనివల్ల గ్రామ ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి అయితే వర్మ గారి దిబ్బ మీద గంట గంటకి కరెంటు తీసేస్తారు. దీని వల్ల ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా స్పందించి విద్యుత్తు లైన్ మెన్ గ్రామంలో తిరిగితే బాగుంటుందని స్థానికులు అంటున్నారు.

# అమలాపురంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు స్కూల్ నందు హర్ ఘర్ తిరంగా ర్యాలీ ప్రిన్సిపాల్ రాంప్రసాద్ అధ్యక్షతన 400 మంది విద్యార్థినీ విద్యార్థులతో భారీ ర్యాలీ ఆర్టీసీ కాంప్లెక్స్ సెంటర్ నుండి గడియారస్తంభం మీదుగా ముమ్మిడివరం గేట్ వరకు వందేమాతరం, భరతమాతకు జై అనే నినాదాలతో పట్టణం అంతా మారుమోగి దేశభక్తి భావన పెంపొందించే విధంగా ర్యాలీ జరిగింది. ఈకార్యక్రమంలో డి.ఈ.ఓ కమలకుమారి , డిప్యూటీ కలెక్టర్ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఆ మధుసూధన రావు ఇంచార్జి డి.వై ఈ.ఓ సూర్యప్రకాశం, సిఎమ్ఓ బి.వీ. వీ సుబ్రహ్మణ్యం, ఎమ్ ఈ ఓ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్.ఎన్ . శేషారెడ్డి, సెక్రెటరీ శృతి రెడ్డి కాలేజీ ప్రిన్సిపాల్ చలపతి రావు, ఆదిత్య స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ సుధ అభినందించారు.

# సీతానగరం మండలంలో పలు కుటుంబాలను బత్తుల పరామర్శ



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం లోని పలు గ్రామాలలో మరణించిన వారి కుటుంబాలను రాజానగరం నియోజకవర్గం జనసేన కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. పురుషోత్తపట్నం గ్రామంలో కనుగొనల కొండలరావు, సింగవరం గ్రామంలో జవ్వాది సత్యవతి, సీతా నగరానికి చెందిన ఆశా వర్కర్ గంటా రోజా వెంకట సత్యవతి, ఉప్పులూరి సత్యనారాయణ,రఘుదేవ పురానికి చెందిన పాలచర్ల రామ సీత, చినకొండేపూడి కి చెందిన ఆకాశపు సాహెబ్, భూముల సూరయ్య, జొన్నకూటి నాగేశ్వరరావు, వరిగేటి రమేష్ స్వర్గస్తులైనారన్న సంగతి కార్యకర్తల ద్వారా తెలుసుకొని వారి కుటుంబాలను బత్తుల వెంకటలక్ష్మిపరామర్శించి వారికి మనో ధైర్యాన్ని చెప్పారు. అనంతరం రామచంద్రపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకులు కలగర పుల్లారావు కాలికి గాయమైన సంగతి తెలుసుకొని వారిని కూడా బత్తుల వెంకటలక్ష్మి పరమర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆగస్టు 15 సందర్భంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ ముందస్తు వేడుకలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా ర్యాలీని బుధవారం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.కె. రత్న మాణిక్యం తెలియజేశారు.విద్యార్థులు ప్రజల్లో జాతీయ






స్ఫూర్తిని నింపటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు వకృత్వ, వ్యాసరచన, క్విజ్, మరియు క్రీడా పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లిశేఖర్, జి. వెంకట్రావు,ఆర్.సిహెచ్. నాగేశ్వరరావు, డా. వై.పద్మ,కె .శైలజ,కె.శకుంతల,కె. శ్రీలక్ష్మి, కె. శ్రీదేవి, సిహెచ్. రాజబాబు, ఎన్.వి.వి.ఎస్. ఎన్.మూర్తి, ఎన్. రమేష్,ఆర్. మౌనిక, జి. సాయికుమార్, పి. అలివేలు, బి.సంఘం నాయుడు,తదితర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## వరుపుల రాజా 49వ జయంతి వేడుకలు.

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్. ఏలేశ్వరంమండలం పెద్దనాపల్లి గ్రామంలో దివంగత నేత వరుపుల రాజా 49 వ జయంతి వేడుకలు పెద్దనాపల్లి గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాశరావు,ఎంపీటీసీ బుద్ధసత్యవతిఈశ్వరరావు,యూత్ లీడర్ బుద్ధ కృష్ణబాబు ఆధ్వర్యంలో సచివాలయం ఒకటి వద్ద ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి అభిమానులకుళ తినిపించారు.ఈ సందర్భంగా వారు స్వర్గీయ వరుపుల రాజాతో ఉన్న అనుభందాన్ని నెమరు వేసికున్నారు.వరుపుల రాజా ఆశయ సాధనకు తమ వంతు కృషి



చేస్తామని బుద్ధ బ్రదర్స్ అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సత్యప్రభకి రాఖీ కట్టిన బిజెపి జిల్లా అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్.

ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్. బుధవారం అఖండ భారత్ దివస్ సందర్భంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆదేశాల మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా,రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురంధేశ్వరి పిలుపు మేరకు యావత్ భారతీయులు అందరి ఇళ్లపై స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మన దేశ జాతీయ జెండా త్రివర్ణ పతాకం ఎగురవేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్ తెలియజేసారు. అనంతరం ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజాని కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షుడు చిలుకూరి రామ్ కుమార్ ప్రత్తిపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి జాతీయ జెండాను అందచేసి,త్వరలో వచ్చే రక్షాబంధన్ సందర్భంగా ఆయన రాఖీ కట్టారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిజెపి కన్వీనర్,బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు శింగిలిదేవి సత్తిరాజు పాల్గొన్నారు



## స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలి



అంబాజీపేట ( విశ్వం వాయిస్ న్యూస్ )స్వాతంత్ర సమరయోధులను ఆదర్శంగా తీసుకోవాలని సర్పంచ్ నాగబత్తుల శాంత కుమారి సుబ్బారావు అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ను పురస్కరించుకొని మాచవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, వ్యాసరచన వేషధారణ పోటీలు గ్రామపంచాయతీలో నిర్వహించారు. చిన్నారులకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమం లో మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు , కార్యదర్శి జి వి వి కుమార్ , వార్డు సభ్యులు ఎం సాంబం , గోసంగి సత్యనారాయణ, నెల్లి దుర్గ ప్రసాద్ , కుసుమ విజయ, కోట గోపి, కుమార్ , గుమస్తా సుబ్రహ్మణ్యం, నక్కా భాస్కరరావు జడ్జిలు గా జిత్తుక ఆశీర్వాదం , పొలమూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. పొలమూరి వెంకట్ కి సన్మానం : ఇటీవల ఇండియన్ ఐకాన్ అవార్డు అందుకున్న సహజ కవి పొలమూరి వెంకట్ ను, తెలుగు పండితులు జిత్తుక ఆశీర్వాదం కు మాచవరం కార్యాలయంలో సర్పంచ్ శాంత కుమారి, పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు .

## అన్నా క్యాంటీన్ ను పరిశీలించిన ఎమ్మెల్యే వేగుళ్ళ...



మండపేట టౌన్ న్యూస్:-మండపేట ఏడిద రోడ్డు లోనీ అన్న క్యాంటీన్ ను బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. అక్కడ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మాజీ సొసైటీ అధ్యక్షులు మల్లిపూడి గణేష్, శిరంగ ఈశ్వరరావు, తదితర్లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జోగేశ్వరరావు ను కలిసిన తహసిల్దార్ తేజేశ్వరరావు...



మండపేట టౌన్ న్యూస్:- మండపేట తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తేజేశ్వరరావు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. మండపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ తేజేశ్వరరావు ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు తహసిల్దార్ వివరించారు.

## ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలి

-ఉమ్మిడి వెంకటరావు.



ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్.77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని కాకినాడ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకటరావు అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి జాతీయ జెండా ఏలేశ్వరం పట్టణంలో 2వ వార్డు షిర్డీ నగర్లో ఉమ్మిడి వెంకటరావు ఆధ్వర్యంలో ఇంటి ఇంటింటికి జాతీయ జెండా పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గొల్లపూడి గణేష్,ఏలేశ్వరం భారతీయ జనతా పార్టీ ఆర్యవైశ్య సంఘం నాయకులు గొల్లపూడి సత్యనారాయణ, ఏలేశ్వరం నగరం భారతీయ జనతా పార్టీ నాయకులు పోతాబత్తుల పెదబాబు,దొంతంశెట్టి చంద్రశేఖర్ , అలేటి అనిల్ కుమార్,పలివెల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గద్దె సురేష్ కుమార్తెను పెండ్లి కుమార్తెను చేసే వేడుకలో పాల్గొన్న బత్తుల వెంకటలక్ష్మి



సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో గద్దె వారి ఇంట జరుగుతున్న వివాహ మహోత్సవానికి తెలుగుదేశం నాయకులు గద్దె సురేష్ ఆహ్వానం మేరకు వారి కుమార్తెను నేడు పెళ్లికుమార్తెను చేసే వేడుకలో రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పాల్గొని నూతన వధువుని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపిపార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైవేపైఆక్రమణలు తొలగింపు



విశ్వం వాయిస్ రావులపాలెం

14/8/2024స్థానిక రావులపాలెం గ్రామ శివారు రావులపాడు గ్రామ నేషనల్ హైవే ప్రక్కన మార్కెట్ యార్డ్ కి దగ్గరలో హైవే పక్కన ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న ఆక్రమణదారులకు ఇదివరలో మూడుసార్లు నోటీసులు జారీ చేశామని వారు అవి ఖాతరు చేయకుండా తమ వ్యాపారాలు హైవే పక్కన చేస్తూ ప్రజలకు ఇబ్బందులను కలగ చేస్తున్నారని ఎన్నో ప్రమాదాలకు వారు కారణమయ్యారని కంప్లైంటు నేషనల్ హైవే అధికారులకి చేరడంతో వారు ఆక్రమణలు తొలగింపు పని మొదలుపెట్టామని ప్రజలకు ఎటువంటి అసౌ కర్యాలు కలిగించకూడదని హైవే పక్కన వాహనదారులు ఆపి ప్రమాదాలు కారణం కాకూడదని ఆక్రమణదారులకు హెచ్చరించి వారి ఆక్రమణలను తొలగిస్తున్నాము అని నేషనల్ హైవే అధికారులు తెలియజేశారు

## దుర్గా దేవి వార్షికోత్సవ ఉత్సవం...భక్తులకు అన్నదానం...



మండపేట టౌన్ న్యూస్:- మండపేట కలువ పువ్వు సెంటర్ లో వేంచేసి వున్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు బుదవారం ఘనం గా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఆలయాన్ని సుందరం గా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా టౌన్ హాల్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విశేష పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం సంధర్భంగా బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శ్రీ దుర్గాదేవి ఆలయన్ని సందర్శించారు. అమ్మవార్ని దర్శించుకున్నారు. అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మాజీ సొసైటీ అధ్యక్షులు మల్లిపూడి గణేష్, శిరంగ ఈశ్వరరావు, పెద్ద చౌదరి, పుల్లాజి, తదితర్లు పాల్గొన్నారు.

# ఘనంగా దివంగత వరుపుల రాజా జన్మదిన వేడుకలు ,



ఏలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్.ఏలేశ్వరం: పట్టణంలోని స్థానిక భవిత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థులతో ప్రతిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు వరుపుల సత్యప్రభ రాజా బుధవారం భోజనం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ నా భర్త దివంగత నేత వరుపుల రాజా పుట్టినరోజు సందర్భంగా భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి దివ్యాంగుల మధ్యలో కూర్చుని వారితో పాటు భోజనం చేయడం చాలా సంతోషంగా,ఆనందంగా ఉందని ఆమె అన్నారు. అనంతరం ఆమె విద్యార్థులకు పోషక పదార్థాలను పంపిణీ చేశారు.అనంతరం యువ నాయకులు బొదిరెడ్డి గోపి ఇంటి వద్ద భార్య కేకును కట్ చేసి,వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు.ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు,రొట్టెలను ఎమ్మెల్యే అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు,ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి,ఎంఈఓ బి. అబ్బాయి,ఎంపీడీవో,మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు,డాక్టర్ ఎన్. విజయంబాబు, చిక్కాల లక్ష్మణరావు, కౌన్సిలర్లు మూదినారాయణస్వామి,బొదిరెడ్డి గోపాలకృష్ణ,కొప్పుల బాబ్జి తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయంకులు, కార్యకర్తలు, భవితా పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు

# మొక్కలు మనుషుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయా ?

## భూగర్భ జలాలను మింగేస్తున్న చెట్లు
## మానవ మనుగడకు మరణ మృదంగం
## మొగుస్తున్న మొక్కలు
## స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా
## కోనోకార్పస్ మొక్కలను నిర్మూలించే
## కార్యక్రమం ప్రభుత్వం ప్రారంభించాలి





విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం :-వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నట్టుగా మొక్కలు మనుషుల ఆరోగ్యాలను ప్రభావితం చేయగలుగుతాయా అన్న అంశంపై చాలా ప్రయోగాలు జరిగాయి. కొన్ని రకాల మొక్కలు మనుషుల చర్మం, శ్వాసవ్యవస్థలపై ప్రభావితం చూపుతాయన్నది కొన్నిరకాల పరిశోధనల్లో కూడా తెలిసింది.సాధారణంగా పార్థీనియం, పొద్దుతిరుగుడు,ఉమ్మెత్త, చామంతి,మందార, గులాబీ మొక్కల పుప్పొడి రేణువులు తాకడం వల్ల కొంతమందికి స్కిన్ అలర్జీ రావటం.ఒకవేళ తెలియకుండా వాటి వాసన పీల్చినా శ్వాసనాళాలు, ఊపిరితిత్తుల్లో కొన్ని రసాయనాలు విడుదలై శ్లేష్మం(మ్యూకస్) పెరిగిపోయి కఫం,దగ్గు, శ్వాసలో ఇబ్బంది తలెత్తే అవకాశం ఉంది. వైద్యపరిభాషలో దీన్ని (అలర్జిక్ బ్రాంకైటిస్ ) బ్రాంకిల్ హైపర్ రియాక్టివిటీ అని పిలుస్తారు. కొంతమందిపై కొన్ని రకాల మొక్కలు ప్రభావం చూపుతాయి.ఇదివరకే ఆస్థమా,చర్మసంబంధ అలర్జీ ఉన్నవారిపై ఇవి ఎక్కువ ప్రభావం చూపుతాయి.ఈరకం అలర్జీలకు చికిత్స ఉందిఅయితే శంఖు రూపంలో( కోన్ ఆకారం)లో పచ్చగా, అందంగా, ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి.నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధ దేశాలు గుబురుగా పెరిగే ఈచెట్లను ఆదరించాయి.భారత్,పాకిస్తాన్,అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఈ మొక్కలను రహదారులు, గార్డెనింగ్,కమ్యూనిటీ,అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు.ఆ తర్వాత ఆయా ప్రభుత్వాలు తమ నిర్ణయంపై వెనక్కి తగ్గి మొక్కలు నిర్మూనిలించే ప్రయత్నం చేస్తున్నాయి.కోనోకార్పస్ పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతోందని వృక్ష,పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈకారణంగా కోనోకార్పస్ మొక్కల పట్ల వ్యతిరేకత ప్రారంభమైందితెలంగాణతో పాటూ మధ్యప్రదేశ్, మహారాష్ట్రలలో కోనోకార్పస్‌పై విస్తృత చర్చ సాగింది. మహారాష్ట్రలో 'పుణె' నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే పబ్లిక్ పార్కులలో కోనోకార్పస్ మొక్కల పెంపకాన్ని చేపట్టొద్దని స్థానిక పర్యావరణవేత్తలు ప్రభుత్వాన్ని కోరారు.అయితే తెలంగాణలో కూడా క్షేత్రస్థాయి పర్యటనల్లో, గ్రామపంచాయతీల నర్సరీల్లో పెంచుతున్న కోనోకార్పస్ మొక్కలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ హరితహారంలో భాగంగా ఎక్కువగా నాటుతున్నట్టుగా తమ దృష్టికి వచ్చిందని,విదేశీ జాతికి చెందిన ఈమొక్క వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని,అందుకే వీటి పెంపకాన్ని ప్రోత్సహించవద్దని తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమీషనర్ ఇటీవల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు లిఖిత పూర్వక ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగిందిఅరబ్,మధ్యప్రాచ్య దేశాల్లో కోనోకార్పస్‌ను (దమన్)అని పిలుస్తారు. పచ్చదనంతో పాటు వాతావరణంలో వేడి నియంత్రిస్తుందని,ఎడారి వాతావరణంలో దుమ్ము, ధూళి,గాలితో పాటు వచ్చే ఇసుకను అడ్డుకుంటుందని ఆ దేశాలు కోనోకార్పస్‌ను పెద్ద సంఖ్యలో పెంచాయిఅయితే,ఇప్పుడు కువైట్, ఖతార్,యూఏఈ లాంటి దేశాలు నర్సరీల్లో దీని పెంపకం,దిగుమతులను నియంత్రించాయి.సహజంగా మాంగ్రూవ్ జాతి మొక్కలు బలమైన వేర్లు కలిగి ఉంటాయి. దీంతో,అవి భూగర్భంలో చొచ్చుకుపోయి అండర్ గ్రౌండ్ గుండా వేసిన కమ్యూనికేషన్,తాగునీరు, డ్రైనేజీ పైపులైన్‌లకు నష్టం చేస్తాయి.గోడలు,ఇతర నిర్మాణాలు వీటి వేర్లతో దెబ్బతింటాయి.అదే సందర్భంలో ఈ మొక్క పండ్లు,పుష్పాలు తినేందుకు పనికిరావు. కనీసం పక్షులు గూడు కట్టుకునేందుకు కూడా ఈ చెట్టు పనికి రాదు.కేవలం అందం,ఆకర్షణ తప్ప ఇతర ఉపయోగాలు లేవు. భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తుంది.అందుకే స్వదేశీ మొక్కలైన చింత, వేప,మర్రి,పొగడ, ఆకాశమల్లె లాంటి చెట్లను నాటాలని వృక్షశాస్త్ర నిపుణులుగా ప్రభుత్వాలను కోరుతున్నాయిగతంలో పాకిస్తాన్‌లోని కరాచీ,ఇస్లామాబాద్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో ఈమొక్కలు పెంచడంపై స్థానిక పర్యావరణవేత్తలు ప్రభుత్వానికి తమ ఆందోళన వ్యక్తం చేసారు.కరాచీ యూనివర్సిటీ బాటనీ విభాగం ఆధ్వర్యంలో కోనోకార్పస్‌తో పాటు ఇతర 32 జాతి మొక్కల వల్ల అక్కడి వాతావరణంలో ముఖ్యంగా గాలి నాణ్యతపై ప్రభావం పడుతోందన్న అంశంపై ఎయిరోబయాలజిస్ట్‌లు పరిశోధనలు నిర్వహించారు.కరాచీలో ఆస్థమా పేషంట్ల సంఖ్య ఎక్కువగా ఉందని, అందుకు ఈమొక్కలే కారణమని అందులో తేలింది.దేశవాళీ చెట్లనే పెంచాలని అక్కడి వృక్షశాస్త్రవేత్తలు సూచించారుభారీ ఎత్తున మొక్కలు నాటే హరితహారం లాంటి కార్యక్రమాల్లో దేశవాళీ మొక్కలనే నాటాలని బోటనిస్టులు సూచిస్తున్నారు.అందువలన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుని ఈ మొక్కల ఎక్కడ ఉన్నవో గుర్తించి వాటిని తొలగించి మన మొక్కలను నాటేలా ఒక ఉద్యమంలా కార్యక్రమం మొదలు పెట్టాలని.ఈ కార్యక్రమానికి ప్రజలు కుడా పాల్గొన్ని సహాయ సకారాలు అందించే విధంగా కృషి చేయాలనీ ఆశిస్తూ,ఈ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈకార్యక్రమం ప్రారంభించాలని కోరుకుంటూ

---

## కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో "విద్యాజ్యోతి" స్కాలర్షిప్పు అందజేత.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాజానగరం మండలం పాలచర్ల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యాజ్యోతి స్కాలర్షిప్ లను బ్యాంక్ మేనేజర్ ఢిల్లీరావు చేతుల మీదుగా అందజేశారు. బుధవారం పాలచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఐదోవ తరగతి నుండి పదోవ తరగతి వరకు ప్రధమ శ్రేణి విజేతలకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున ఆరుగురు విద్యార్థులకు కెనరా బ్యాంక్ ఢిల్లీ రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు విద్య ఆవశ్యకత, జాతీయ విధానం మరియు కెనరా బ్యాంక్ ప్రయోజనాలను తెలియజేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ ఢిల్లీ రావును గ్రామస్తులు పూలమాలవేసి సాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి చంటిబాబు, విద్యా కమిటీ చైర్మన్ తిరుమలశెట్టి అర్జునరావు, వీరబ్రహ్మం, దాసరి శ్రీనివాస్, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ ఐ సి ఉద్యోగుల సంఘం నాయకులు బెనర్జీ హఠాన్మరణం



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:జీవిత బీమా సంస్థ ఉద్యోగుల సంఘం పూర్వపు ప్రధాన కార్యదర్శి,సీనియర్ నాయకుడు ఎం ఏ ఎఫ్ బెనర్జీ బుధవారం ఉదయం మరణించారు.గత మూడు దశాబ్దాలుగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి గా,అధ్యక్షునిగా సుదీర్ఘ కాలం ఉభయ గోదావరి జిల్లాలలోని ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేశారు. ఎల్ఐసి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాలకు ఆయన మొదటి వరుసలో ఉండి నాయకత్వం వహించారు ఉపయోగ గోదావరి జిల్లాలలోని ఎల్ఐసి ఉద్యోగుల తలలో నాలుకలా ఏ ఉద్యోగికి కష్టం వచ్చినా ఆ కష్టం తనదిగా భావించి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఎంతో మానవతా దృక్పథంతో వ్యవహరించే వారిని పలువురు ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. బొమ్మూరు ఆదర్శ నగర్ లోని ఆయన స్వగృహం వద్ద బెనర్జీ పార్థివ దేహాన్ని సందర్శకుల దర్శనార్థం ఉంచారు గురువారం ఉదయం ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బెనర్జీ మరణం ఎల్ఐసి ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు తీరనిలోటని ఉద్యోగుల సంఘం ఉభయ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు గుబ్బల.రాంబాబు, ఎం కోదండరామ్ అన్నారు. బెనర్జీ మరణ వార్త తెలియగానే ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఉభయగోదావరి జిల్లాలోని 20 శాఖా కార్యాలయాల్లో బెనర్జీ చిత్రపటానికి నివాళులర్పించి అంజలి ఘటించారు ఎల్ఐసి మోరంపూడి డివిజన్ ఆఫీసులో జరిగిన సమావేశంలో బెనర్జీ ఆత్మశాంతికి ప్రార్థిస్తూ ఉద్యోగులందరూ నివాళులర్పించారు ఎల్ఐసి సీనియర్ డివిజన్ మేనేజర్ కే.సంధ్యారాణి, మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు ఎస్ గంగయ్య, బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం ఉపయోగాలు జిల్లాల నాయకులు బత్తుల భరణి, తాతేశ్వర్, సత్యదేవ, గొల్లపల్లి శ్రీనివాస్, ఎస్ ఆర్ జె మాథ్యూస్, ఏ సుబ్బారావు, బొక్క శ్రీనివాస్, ఏకే విశ్వనాథ్, డి కిషోర్ కుమార్, వేమగిరి వెంకటేశ్వరరావు, ఎల్ఐసి కి చెందిన వివిధ సంఘాల నాయకులు మేనేజర్లు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై బెనర్జీకి నివాళులర్పించారు.

## జేసీగా చిన రాముడు బుధవారం బాధ్యతలు స్వీకరణ





రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన రాముడు బుధవారం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలను స్వీకరించారు. తొలిగా స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ పి ప్రశాంతి ని మర్యాద పూర్వకంగా కలిసి బొకే ను అందచేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి ,జాయింట్ కలెక్టర్ చిన రాముడు తో జిల్లాలోని ప్రాధాన్యత అంశాలపై చర్చించడం జరిగింది. అనంతరం కలెక్టర్ కార్యాలయం చేరుకున్న చిన రాముడు జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో ఆయన జేసీగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జి నరసింహులు కలెక్టర్ సిబ్బంది ఇతర శాఖల అధికారులు చిన రాముడు ను కలిసి అభినందనలు తెలియజేశారు.

## పోలీసు, ఐసిడీఎస్ అధికారులతో జన కళ్యాణ్, శ్రమ స్వచ్ఛందతో సాధారణ తనిఖీ



మండపేట...18 ఏళ్ల లోపు బాల బాలికలను పనిలో పెట్టుకుంటే యజమానులకు ఇబ్బందులు తప్పవని మండపేట సహాయక కార్మిక అధికారి ( లేబర్ ఆఫీసర్ ) కాశీ శివ నాగ మల్లేశ్వరరావు హెచ్చరించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన కపిలేశ్వపురం మండలం లో పర్యటించారు. పోలీసు, ఐసిడీఎస్ అధికారులతో పాటు జన కళ్యాణ్, శ్రమ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి ఆయన పలు షాపులను, కార్మిక సంస్థలను తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ కార్మిక చట్టాల ప్రకారం నడుచుకోవాలని ఈ సందర్భంగా ఆయన యజమానులకు హెచ్చరించారు. 18 ఏళ్ల లోపు బాలలను పనిలో పెట్టుకుంటే జైలు శిక్షా, జరిమాన రెండూ విధించడం జరుగుతుందన్నారు. వ్యాపారులంతా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

## మా జీవితం "రాజా" ఆశయ సాధనకు పునరంకితం

### ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పునరుద్ఘాటన
### వి.టి.ఆర్. ట్రస్ట్ సేవలు కొనసాగుతాయి
### ఘనంగా వరుపుల రాజా జయంతి వేడుకలు
### బడి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ
### ఆస్పత్రి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ





శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ : ప్రత్తిపాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ దివంగత నేత వరుపుల రాజా ఆశయ సాధనకు పునరంకితం అవుతామని రాజా సతీమణి, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, కుమారుడు సాయి తర్షిత్ పునరుద్ఘాటించారు. రాజా స్థాపించి సుదీర్ఘ కాలం పాటు నిరవధిక విద్య, వైద్య, ఆరోగ్య, కళా, సాంస్కృతిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో రాజా చేసిన సేవలకు వేదికగా నిలిచిన, ఆయన తాత పేరు మీద స్థాపించిన వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు సామాజిక సేవలను ఏటేటా కొనసాగిస్తామని తల్లీ, కుమారులు ఇరువురూ నియోజకవర్గ ప్రజలకు మరో మారు హామీని ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే సత్యప్రభ నేతృత్వంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతులపూడి మండలాల్లోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో వరుపుల రాజా జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రాజా విగ్రహం, చిత్ర పటాలకు పూల మాలలను వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన సేవలను స్మరించు కున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. రాజా జయంతి వేడుకల సందర్భంగా సత్యప్రభ నేతృత్వంలో ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లోనూ, సాయి తర్షిత్ నేతృత్వంలో శంఖవరం, రౌతులపూడి మండలాల్లోనూ వివిధ సేవా కార్యక్రమాలను కార్యకర్తలు చేపట్టారు. ఏలేశ్వరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రత్తిపాడులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను ఎమ్మెల్యే సందర్శించారు. ఆస్పత్రి రోగుల యోగ, క్షేమాలను, అందుతున్న వైద్య సహాయం గురించి అడిగి తెలుసు కున్నారు. రాజా జ్ఞాపకార్థం వారందరికీ పండ్లు, రొట్టెలు, బిస్కత్తుల పొట్లాలను ఎమ్మెల్యే సత్యప్రభ పంచారు. అలాగే శంఖవరం మండలం సీతయ్యమ్మపేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ నిర్వహణలోని ఆర్.ఆర్. ఆస్పత్రి ప్రాంగణంలోని కుష్ఠ నివారణ కేంద్రంలోని రోగులు అందరికీ పండ్లు, రొట్టెలు, బిస్కత్తుల పొట్లాలను సాయితర్షిత్ పంచారు. అలాగే శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు 722 మందికి రెండేసి చొప్పున నోటు పుస్తకాలను రాజా జ్ఞాపకార్థం సాయితర్షిత్ బహుకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సభా వేదికపై నుంచి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యాన్ని ఉద్దేశించి సాయితర్షిత్ మాట్లాడుతూ... ఈ యేటి మేటి విద్యార్థి ఒకరికి వరుపుల తమ్మారావు ఫౌండేషన్ తరఫున త్వరలో ల్యాప్ టాప్ ను బహూకరిస్తామని విద్యార్థుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పురిగొల్పారు. అనంతరం వరుపుల తమ్మారావు ఫౌండేషన్ ద్వారా రాజా సజీవ కాలంలోనూ, అనంతర కాలంలోనూ చేసిన పలు ప్రజా ప్రయోజన సేవా కార్యక్రమాల గురించి పూర్వపు ఉభయగోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ సీనియర్ నేత పర్వత సురేష్ సోదాహరణంగా విద్యార్థులకు వివరించారు. ఆయన స్మృత్యర్థం ఫౌండేషన్ సేవలు ఇక మీదట కూడా ఏటేటా యధావిధిగా కొనసాగుతాయని వరుపుల కుటుంబ ఆత్మీయుడు, శ్రేయాభిలాషిగా సురేష్ ప్రకటించారు. దీనికి ముందు సురేష్ తన ఇంటి వద్ద ప్రత్యేకంగా వరుపుల రాజా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ శ్రేణుల సమక్షంలో రాజా చిత్ర పటాన్ని పూల మాలలతో అలంకరించి, ఘన నివాళులు అర్పించారు. కేకును కోసి అందరికీ పంచారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర పార్టీ టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు(శివ), శంఖవరం మండలం పార్టీ అధ్యక్షుడు బద్ది రామారావు, ప్రత్తిపాడు నియోజకవర్గం పార్టీ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, అన్నవరం వకీలు రాజాల చిట్టిబాబు, నియోజకవర్గం జనసేన క్రియాశీలక నేత మేకల కృష్ణ, శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్, శంఖవరం జిల్లా ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.టి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఉత్సాహంగా సాగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ

### - అశేషంగా హాజరైన ప్రజలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ ఉత్సాహంగా సాగింది. స్థానిక పుష్కరాల రేవు దగ్గర నుంచి గోదావరి గట్టున ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వరకూ సాగిన ఈ ర్యాలీకి రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ముఖ్య అతిధులుగా హాజరై జనసేన పార్టీ రాజమండ్రి సిటీ ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ, అధ్యక్షులు వై శ్రీను తదితర కూటమి నాయకులతో కలిసి శాంతికి చిహ్నమైన పావురాలను ఎగురవేసి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్





మహోత్సవంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు. జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడటం మనందరి భాద్యతన్నారు. ప్రతి భారతీయునిలో దేశభక్తి పెంపొందించేలా "హర్ ఘర్ తిరంగా" విధిగా నిర్వర్తిండ్దామన్నారు. దేశ సమగ్రతను కాపాడే ఈ మహోన్నత కార్యక్రమములో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొని... మన ఇళ్ల వద్ద జాతీయ పతకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న స్వాతంత్ర సమరయోధులను, వారి నిస్వార్ధ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

## మధురపూడి విమానాశ్రయంలో నల్లారికి ఘన స్వాగతం.



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి బుధవారం మధురపూడి విమానాశ్రయంలో భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి హైదరాబాదు నుండి రాజమహేంద్రవరంలో జరగనున్న పలు కార్యక్రమాల నిమిత్తం విమానాశ్రయానికి విచ్చేశారు. ఆయనకు రాజానగరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి ఆధ్వర్యంలో పలువురు భాజపా నాయకులు పెద్ద ఎత్తున విచ్చేసి నల్లారికి పూలమాలలు వేసి సాలువతో ఘనంగా సత్కరించి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ పురందేశ్వరిచే అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర గ్రంథం ఆవిష్కరణ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) తూర్పుగోదావరి జిల్లా శాఖ ప్రచురించిన అల్లూరి సీతారామరాజు చరిత్ర పరిశోధకులు పడాల వీరభద్రరావు రచించిన అల్లూరి సీతారామరాజు వాస్తవ చరిత్ర పరిశోధనాత్మక గ్రంథాన్ని బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాజమహేంద్రవరం పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు చరిత్రను వాస్తవ కథనాలతో తీసుకువచ్చిన అల్లూరి చరిత్ర పరిశోధకులు, రచయిత పడాల వీరభద్రరావును ఎంపీ అభినందించారు.ఈ గ్రంథంలో తన తండ్రి నందమూరి తారకరామారావు అల్లూరి చరిత్ర వ్యాప్తికి చేసిన కృషిని కూడా తెలియజేస్తూ ప్రస్తావించడం జరిగిందని చరిత్రలో ఎన్నో వెలుగు చూడని విషయాలు కూడా వ్రాయడం జరిగిందని కొనియాడారు. ఈ సందర్భంగా సభకు అధ్యక్షత వహించిన కలెక్టర్ పి. ప్రశాంతి ఎంపీ పురందేశ్వరిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అల్లూరి సీతారామరాజు చరిత్ర పరిశోధకులు, రచయిత పడాల వీరభద్రరావు ఎంపీ పురందేశ్వరికి అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జ్ఞాపికను అందజేసి, గ్రంథాన్ని ఆవిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్యచౌదరి, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

## ఆర్యాపురం శ్రీ రాధాకృష్ణ మందిరంలో
# 16నుంచి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:

స్థానిక ఆర్యాపురంశ్రీకృష్ణ చైతన్య మిషన్,ఆశ్రమం,శ్రీ గౌరాంగ రాధాకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఈనెల 16వ తేదీ శుక్రవారం ప్రారంభమవుతాయి.ఆశ్రమ వ్యవస్థాపకులు శ్రీల త్రిదండి స్వామి భక్తి వైభవ పూరీ గోస్వామి మహారాజ్, శ్రీల ఆచార్యదేవ శ్రీ త్రిదండి స్వామి భక్తి కమల గోవింద గోస్వామి మహారాజ్ కరకమల సంజాతులు శ్రీ త్రిదండి స్వామి భక్తి కంకణ బన మహారాజ్ ఆశీస్సులతో 26వ తేదీ వరకు జరిగే ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి శ్రీ రాధాకృష్ణుల ఊయల ఉత్సవం కన్నుల పండువగా జరుగుతుంది.17 సాయంత్రం 7.30 నుంచి రాత్రి 9గంటల వరకు చే ఊయల లీలా విశిష్టతపై ఉపన్యాసం ఉంటుందని,18వ తేదీ ఆదివారం ఉదయం 8గంటల నుంచి భగవద్గీత పోటీలు జరుగుతాయని ఆశ్రమం ఇన్చార్జి శ్రీపాద హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు.19న బలరామ జయంతి పురస్కరించుకుని ఉదయం 9 గంటలకు



గోపూజ జరుగుతుందని తెలిపారు. 26వ తేదీ సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుగుతాయి. ఉదయం 4న్నరకు మంగళహారతితో మొదలుపెట్టి, తులసి ప్రదక్షిణ, నగర సంకీర్తన, గోపూజ, హరినామ సంకీర్తన, సాయంత్రం భజన, ఉట్టికొట్టడం, బాలకృష్ణ వేషధారణ పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ఉంటాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనేవారు 18వ తేదీ నుంచి 25వ తేదీలోగా పేర్లు నమోదుచేసుకోవాలని తెలిపారు. రాత్రి 8గంటలకు భరత నాట్యం, శ్రీ మద్భాగవత ప్రవచనం, శ్రీ కృష్ణ ఆవిర్భావ విశిష్టతపై ప్రవచనం, రాత్రి 11గంటలకు వేదపఠనం, శ్రీ బాలగోపాలునికి 108 కలశాలతో పంచామృతాభిషేకం,ఫల పుష్పాదుల తో అభిషేకం,రాత్రి 12 గంటలకు 56 రకాల పిండి వంటలతో మహారాజ భోగ నివేదన అనంతరం గోదావరి మాతకు మహా హారతి,తీర్ధప్రసాద వితరణ ఉంటాయని హరిదాస్ బ్రహ్మచారి తెలిపారు.

## సింగవరంలో ఉత్సాహంగా సాగిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ



తూర్పుగోదావరి జిల్లా సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం శింగవరం గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది. ప్రధానమంత్రి మోడీ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, జాతీయ సమైక్యతను సమగ్రతను కాపాడడం మనందరి బాధ్యత అని వైద్యాధికారి తెలిపారు. ప్రతి భారతీయునిలో దేశభక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా విధిగా నిర్వహిద్దామని తెలియజేశారు. అనంతరం ఆరోగ్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శింగవరం ప్రెసిడెంట్ సంగాని చినపోసియ్య, మండల వైద్యాధికారి ఎన్.రాజు, ఎం ఎల్ హెచ్ పి సౌజన్య, ఏఎన్ఎం అరుణ, ఆశాలు దేవి, విజయ, స్వరాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

## హేతుబద్ధంగా ఓటరు జాబితా పరిశీలన




సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025 హేతుబద్ధత కలిగి ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వివేక్ యాదవ్ అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లతో ఓటరు జాబితా, ఫొటో ఓటరు జాబితా తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ 2025 జనవరి 25న నిర్వహించే జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా 18 నుంచి 19 వయసు మధ్య కొత్తగా ఓటరుగా నమోదు అయ్యేవారికి ఏపిక్ కార్డులు పంపిణీ చేసే విధంగా ఇప్పటి నుంచే ఓటరు జాబితా రూపకల్పనలో హేతుబద్ధత కలిగి ఉండాలని ఆదేశించారు. ప్రతీ ఏడాది జనవరి 1, ఏప్రిల్ 1, జూలై1, అక్టోబర్ 1 తేదీల్లో కొత్తగా 18 ఏళ్లు నిండిన వారి పేర్లు ఓటరుగా నమోదు చేస్తున్నట్లు తెలిపారు. యువ ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2025లో భాగంగా ఆగస్టు 20 నుంచి అక్టోబర్ 18 వరకూ బీఎల్‌వోలు ఇంటింటికి వెరిఫికేషన్ చేపట్టాలన్నారు. ఫార్మెట్ 1 నుంచి 8 వరకూ నిర్వహించి నివేదికలు సిద్ధం చేయాల్సి ఉంటుందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రతి శుక్రవారం సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు

# సైబర్ నేరాలతో జాగ్రత్త



రాజానగరం: అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజ హితంగా వాడుకోవలసి ఉండగా, కొంతమంది స్వార్థపరులు తమ స్వార్థానికి వాడుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సునీత గంధం అన్నారు. ఈ సమయంలో యువత అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరాలను అదుపు చేయడంలో కీలకపాత్ర వహించాలని సూచించారు. స్థానిక గోదావరి గ్లోబర్ యూనివర్సిటీలో 'డ్రగ్స్ దుర్వినియోగం %-% యాంటీ ర్యాగింగ్' అనే అంశంపై ఇంజినీరింగ్ విద్యార్థులకు మంగళవారం చైతన్య సదస్సు నిర్వహించారు. కళాశాలలు, యూనివర్సిటీలలో సీనియర్లు, జూనియర్లను వేధింపులకు గురిచేసి ర్యాగింగ్‌కి పాల్పడం తీవ్రమైన నేరంగా పేర్కొన్నారు. ఈ సమయంలో అటువంటి వారిపై విధించే కేసులు,

చట్టాల గురించి అవగాహన కలిగించారు. సీనియర్లు ఎల్లప్పుడూ జూనియర్లకు తమ విజ్ఞానాన్ని పంచుతూ మార్గదర్శకులుగా ఉండాలిగాని, శత్రువుల్లా మారకూడదన్నారు. ఈ విధంగా చేస్తే ర్యాంగింగ్‌కి పాల్పడిన వ్యక్తుల జీవితాలు నాశనమవుతాయని హెచ్చరించారు.జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె.ప్రకాశ్‌బాబు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు ఏ ఒక్కరూ బానిసలు కావొద్దన్నారు. అదనపు ఎస్పీ ఎస్ఆర్ రాజశేఖరరాజు మాట్టాడుతూ సైబర్ నేరగాళ్లు ఏవిధంగా మోసాలకు పాల్పడుతున్నారో వివరించారు. జీజీయూ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంఎంఎస్ శర్మ, ప్రిన్సిపాల్స్ డాక్టర్ టి.జయానంద్‌కుమార్, డాక్టర్ ఎస్‌వీఎస్ఎన్ మూర్తి, రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తేతలి రామారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# జీవితాలు నాశనం చేసుకోవద్దు



రాజమహేంద్రవరం రూరల్: యువత తెలిసీనో, తెలియకనో మాదక ద్రవ్యాల వినియోగం వైపు ప్రభావితులు కావద్దని కలెక్టర్ పి. ప్రశాంతి పిలుపునిచ్చారు. సోమవారం కాతేరులోని వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాలు నియంత్రణపై అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాల్సిన యువత మాదక ద్రవ్యాల బారిన పడి జీవితం నాశనం చేసుకోవద్దని, దాని వల్ల కలిగే దుష్పరిణామాలను ప్రతి ఒక్కరికి తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సమాజంలో నేడు సుమారు 70 శాతం మంది ఆల్కహాల్ తీసుకుంటున్నారన్నారు. డ్రగ్స్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను కూడా వినియోగిస్తున్నారని వీటిని అరికట్టే దిశగా ప్రజలను చైతన్యవంతం చేయాలన్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారకుండా ఉండడానికి విద్యార్థులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా అధికారి పిట్టా సోమశేఖర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారి భవిష్యత్తు, ఆరోగ్యం ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఆర్డీవో కేఎల్ శివజ్యోతి, ఐసీడీఎస్ పీడీ కె.విజయలక్ష్మి, ఏపీఎస్పీ సీఆర్ మెంబర్ టి. ఆదిలక్ష్మి, డీఏఓ మాధవరావు, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ డి.శ్రీనివాస్ పాల్గొన్నారు.నేటి నుంచి అక్టోబర్ 13 వరకూ ఎనిమిది వారాల పాటు హెచ్‌ఐవీపై ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం మీకు తెలుసా..? అనే కార్యక్రమాన్ని చేపడుతున్నామని కలెక్టర్ ప్రశాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్

గ్రీవెన్స్ సమావేశ మందిరంలో డీ వార్మింగ్ డే , మీకు తెలుసా..? ప్రచారాన్ని కలెక్టర్ పి.ప్రశాంతి, ఇన్‌చార్జి జేసీ జి.నరసింహులు, ఇతర వైద్య ఆరోగ్య అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ హెచ్‌ఐవీ ప్రభావం తక్కువగా ఉన్నప్పటికీ తూర్పు గోదావరి జిల్లాలో కేసుల నమోదు సంఖ్య ఎక్కువగా ఉన్న దృష్ట్యా అధికారులు ప్రజలను చైతన్య పరచాలన్నారు.ఆగస్ట్, 20 న డీ వార్మింగ్ డే సందర్భంగా ప్రభుత్వ, ప్రవేట్ స్కూల్ విద్యార్థులకు 'ఆల్బెండజోల్ ' మాత్రలు పంపినీ చేసి పిల్లల మధ్యాహ్నం భోజన సమయంలో వేసుకునేలా చూడాలన్నారు. ఆగస్టు 28 వ తేదీ మరోసారి మిగిలిన పిల్లలకి అందించే క్రమంలో ఇంటింటి ప్రచారం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 1 నుంచి 19 ఏళ్ల వయస్సు కలిగిన 4,30,339 మందికి మాత్రలు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. డీఎంహెచ్ఓ కె.వెంకటేశ్వరరావు, జిల్లా లెప్రసీ, టీబీ అధికారి ఎన్.వసుంధర పాల్గొన్నారు.ప్రజా సమస్యల అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి కలెక్టర్, ఇన్‌చార్జి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఇతర అధికారులు అర్జీలు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా 187 అర్జీలను స్వీకరించామన్నారు.

## నేటి నుంచి వాడపల్లిలో పవిత్రోత్సవాలు



ఆత్రేయపురం: కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి పవిత్రోత్సవాలు బుధవారం ఉదయం నుంచి ఘనంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవదాయ ధర్మదాయశాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈఓ భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు. పవిత్రోత్సవాల సందర్భంగా మూడు రోజులు పాటు ఆలయంలో అష్టోత్తర పూజలు, కల్యాణాలు, ఉపనయనాలు, వివాహాలను రద్దు చేశామన్నారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దుతున్నారు. వివిధ రకాల పుష్పాలు, పువ్వులతో ముస్తాబు చేస్తున్నారుకార్యక్రమాల వివరాలుపవిత్రోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం 8 గంటలకు విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, సాయంత్రం 5 గంటలకు సంకల్పం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, గురువారం ఉదయం 8 గంటలకు సంకల్పం, విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, సాయంత్రం 5 గంటలకు పవిత్రారోహణం, విశేష అర్చన, పవిత్ర ప్రతిష్ట ప్రధాన హోమాలు, 16వ తేదీ ఉదయం 8 గంటలకు సంకల్పం, మహా శాంతిహోమం, ప్రాయశ్చిత్ర హోమం, మహాపూర్ణహుతి, పవిత్ర విసర్జన, మహదాశీర్వచనం నిర్వహించనున్నారు.

## హరీష్ శంకర్ గట్స్ లెక్క ఇది..!



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ సినిమా అంటే చాలు పక్కా పైసా వసూల్ బొమ్మ అని ఆడియన్స్ కూడా ఫిక్స్ అయిపోయారు. 2006 లో షాక్ తో డైరెక్టర్ గా పరిచయమైన హరీష్ శంకర్ దాదాపు 18 ఏళ్లలో కేవలం ఎనిమిది సినిమాలు మాత్రమే తీశాడు. కానీ తీసిన సినిమాలన్నీ కూడా తన డైరెక్షన్ టాలెంట్ ఏంటో ప్రూవ్ చేశాయి. హరీష్ శంకర్ అద్భుతమైన డైరెక్టర్ కానీ అతని మీద ఒక భారీ ఎలిగేషన్ ఉంది. అదే ఆయన రీమేక్ సినిమాలు మాత్రమే చేస్తాడని. సొంతంగా కథలు రాయడ రాదా లేక మరో రీజనా అన్నది పక్కన పెడితే హరీష్ శంకర్ రీమేక్ లను చేయడం కొంతమందికి రుచించట్లేదు. ప్రతిభ గల దర్శకుడే కదా ఎందుకు రీమేక్ లు ఎంచుకోవడం అన్నది వాళ్ల పాయింట్ అయితే ఒరిజినల్ కథ కన్నా రీమేక్ ని కొత్తగా తీయడం పెద్ద ఛాలెంజ్ అంటున్నాడు. ప్రస్తుతం మిస్టర్ బచ్చన్ సినిమాతో వస్తున్న హరీష్ శంకర్ ఈసారి రీమేక్ అన్న కామెంట్స్ కి ఘాటుగానే ఆన్సర్ ఇస్తున్నాడు. రవితేజ, భాగ్య శ్రీ జోడీగా నటిస్తున్న ఈ సినిమాను బాలీవుడ్ మూవీ రైడ్ కు రీమేక్ గా వస్తుంది. ఐతే ఏ డైరెక్టర్ అయినా సరే తను తీసిన సినిమా రీమేక్ కాబట్టి ఒరిజినల్ మూవీ చూడొద్దని అంటాడు. కానీ హరీష్ శంకర్ మాత్రం మిస్టర్ బచ్చన్ చూసే ముందు రైడ్ సినిమా చూడాలని ఆడియన్స్ కోరాడు. ఆ సినిమా చూస్తే మిస్టర్ బచ్చన్ లో ఎలాంటి మార్పులు చేశామో తెలుస్తుందని అన్నారు. మిస్టర్ బచ్చన్ సినిమా విషయంలో హరీష్ శంకర్ కాన్ఫిడెన్స్ ఏ రేంజ్ లో ఉందో ఆయన ఇచ్చిన ఈ స్టేట్మెంట్ చూస్తే అర్థమవుతుంది. మిస్టర్ బచ్చన్ చూసైనా సరే రైడ్ చూడండి.. రైడ్ చూసైనా సరే మిస్టర్ బచ్చన్ చూడండంటూ హరీష్ శంకర్ చెప్పడం ఫ్యాన్స్ కి షాక్ ఇస్తుంది. మిస్టర్ బచ్చన్ ప్రమోషనల్ కంటెంట్ మాస్ ఆడియన్స్ కి కిక్ ఇస్తుంది. ముఖ్యంగా భాగ్య శ్రీ బోర్స్ గ్లామర్ సినిమాలో సంథింగ్ స్పెషల్ గా ఉండేలా అనిపిస్తుంది. మరి మిస్టర్ బచ్చన్ రిలీజ్ ముందు హంగామా బాగున్నా రిలీజ్ తర్వాత ఎలాంటి ఫలితాన్ని అందుకుంటుందో చూడాలి.

## మంచు లక్ష్మి బికినీ మాయ..

టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మంచు లక్ష్మి, ఇటీవల ముంబైకి మారారు టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న మంచు లక్ష్మి, ఇటీవల ముంబైకి మారారు. తండ్రి మోహన్ బాబు వారసురలిగా సినీ బాటలోనే ముందుకు సాగుతూ, టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకుంది లక్ష్మి. నిర్మాతగా, నటిగా, ఇంకా వెబ్ సిరీస్‌లలో కూడా తన సత్తా చాటుతూ, ఇండస్ట్రీలో బిజీబిజీగా కనిపిస్తున్నారు. అయితే ఇటీవలే ఆమె తన కెరీర్‌లో కొత్త పుంతలు తొక్కాలనే లక్ష్యంతో ముంబైకి షిఫ్ట్ అయ్యినట్లు టాక్ వచ్చింది. ముంబైకి మారడం వెనుక ఉన్న కారణాలు వెల్లడిస్తూ, బాలీవుడ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నట్లు లక్ష్మి ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. కొత్త అవకాశాల కోసం ఆడిషన్లకు కూడా వెళ్తున్నానని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా బాలీవుడ్‌లో పనిచేయాలనుకునే దర్శకుల గురించి కూడా ఆమె అభిప్రాయం వ్యక్తం చేశారు. ముంబైకి వెళ్లాక గ్లామర్ విషయంలో మరింత దూసుకుపోతున్నట్లు కనిపిస్తోంది. రీసెంట్ గా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ముంబైకి మారిన విషయమై తన అనుభవాలను పంచుకున్నారు. ముంబైలో శాశ్వతంగా ఉంటారా అని ప్రశ్నించగా, లక్ష్మి తన సమాధానంతో నవ్వులు పూయించారు. బ్రేక్‌ఫాస్ట్ ముంబైలో, డిన్నర్ హైదరాబాద్‌లో అన్నట్లు ఉంది నా పరిస్థితి.. నా ఫ్రెండ్స్ నన్ను ముంబైలోనే ఉండమని సలహా ఇస్తున్నారు.. అని ఆమె తెలిపారు. ఇక సోషల్ మీడియాలో మంచు లక్ష్మి పోస్ట్ చేసే ఫొటోలు నెవ్వర్ బిఫోర్ అనేలా ఉంటున్నాయి.



## బాలయ్య ఫ్యాన్స్ కోసం ట్రిపుల్ ధమాకా !



నందమూరి బాలకృష్ణ బ్యాక్ టు బ్యాక్ అఖండ, వీర సింహారెడ్డి మరియు భగవంత్ కేసరి సినిమాలతో విజయాలను సొంతం చేసుకుని హ్యాట్రిక్ సొంతం చేసుకున్నాడు. సినిమాల్లో హ్యాట్రిక్ దక్కించుకున్న బాలకృష్ణ ఎమ్మెల్యేగా వరుసగా మూడో సారి విజయాన్ని సొంతం చేసుకోవడం ద్వారా హ్యాట్రిక్ ను సొంతం చేసుకున్నాడు. ఫుల్ స్వింగ్ లో ఉన్న బాలకృష్ణ ప్రస్తుతం చేస్తున్న సినిమా పై అందరి దృష్టి ఉంది. బాబీ దర్శకత్వంలో బాలయ్య 109వ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యి చాలా కాలం అయ్యింది. మధ్య లో ఎన్నికల కారణంగా బాలయ్య చిన్న గ్యాప్ తీసుకున్నాడు. ఎమ్మెల్యేగా గెలిచి, ప్రభుత్వం ఏర్పాటు అయిన కారణంగా ఆ గ్యాప్ కాస్త ఎక్కువ అయ్యింది. తాజాగా బాలయ్య షూటింగ్ లో జాయిన్ అయ్యాడు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం మూడు విభిన్నమైన గెటప్స్ లో బాలయ్య ను దర్శకుడు బాబీ చూపించబోతున్నాడు. బాలయ్య ను ఫ్యాన్స్ ఎలా చూస్తూ చొక్కాలు చించుకుంటారో తనకు తెలుసు అని, ఆ విధంగా బాబీ ఈ సినిమాలో బాలయ్యను చూపించే విధంగా స్క్రిప్ట్ ను రాసుకున్నాడు అంటూ ఆ మధ్య చిత్ర యూనిట్ సభ్యులు ఆసక్తికర వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఇప్పుడు బాలయ్య 109వ సినిమా గురించిన వార్తలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా ను ఈ ఏడాది చివరికి విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. థమన్ సంగీతాన్ని అందిస్తున్న ఈ సినిమాలో బాబీ డియోల్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. చిత్ర యూనిట్ సభ్యుల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం బాలకృష్ణ రెండు గెటప్స్ లో గడ్డం లేకుండా కనిపించబోతున్నాడు. ఒక పాత్ర లో మాత్రం చాలా సాలిడ్ మాస్ లుక్ తో కనిపించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.

క్రీడా వాయిస్

## రోహిత్, కోహ్లీకి విశ్రాంతి



దేశవాళీ సీజన్ దులీప్ ట్రోఫీ సెప్టెంబరు 5నుంచి ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో స్టార్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడట్లేదు. మొదటి రౌండ్ మ్యాచ్‌లకు ప్రకటించిన జట్లలో వీరిద్దరి పేర్లు లేవు. అలాగే జస్ప్రీత్ బుమ్రా, రవిచంద్రన్ అశ్విన్, రింకు సింగ్‌లను కూడా ఎంపిక చేయలేదు. సెప్టెంబర్ 5 నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం, బెంగళూరు వేదికలుగా 2024 దులీప్ ట్రోఫీ టోర్నమెంట్ జరగనుంది. ఇందులో రాణించిన ఆటగాళ్లను బంగ్లాదేశ్ సిరీస్‌కు ఎంపిక చేయనుంది. టెస్టు సిరీస్‌కు ఎంపికైతే వారి స్థానంలో ఇతరులకు అవకాశం కల్పిస్తారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ సాధిస్తే దులీప్ ట్రోఫీలో ఆడనున్నాడు. సీనియర్ ఆటగాళ్లు గతంలో దేశవాళీ సీజన్‌లకు దూరంగా ఉండడంతో బిసిసిఐ కొరడా ఝుళిపిస్తోంది. ప్రతి క్రికెటర్ తప్పనిసరిగా దేశవాళీ టోర్నమెంట్‌లలో ఆడాలని, బిసిసిఐ అనుమతి లేకుండా దూరంగా ఉంటే చర్యలు తీసుకుంటామని ప్రకటించడంతో సీనియర్ ఆటగాళ్లంతా టోర్నమెంట్ బరిలోకి దిగుతున్నారు. గతంలో దేశవాళీ సీజన్‌లకు దూరంగా ఉంటున్న కారణంగా శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్‌లకు ఐసిసి టి20 ప్రపంచకప్ టీమిండియా జట్టులో చోటు దక్కని సంగతి తెలిసిందే. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, మహ్మద్ షమీతోపాటు కొందరు క్రికెటర్లకు మాత్రమే ప్రస్తుతం బిసిసిఐ అనుమతి మంజూరు చేసింది.

**బౌలింగ్ కోచ్‌గా మోర్నే మోర్కెల్ :** టీమిండియా పురుషుల క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ ఆల్‌రౌండర్ మోర్నే మోర్కెల్‌ను నియమించారు. ఈ విషయాన్ని బిసిసిఐ కార్యదర్శి జే షా ధ్రువీకరించారు. మోర్కెల్‌కు గతంలో పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా చేసిన అనుభవం ఉంది. భారత్ వేదికగా 2023లో జరిగిన ఐసిసి వన్డే ప్రపంచకప్ జరిగిన సమయంలో పాక్ బౌలింగ్ కోచ్‌గా మోర్కెల్ ఉన్నాడు. గతంలో అతను ఐపిఎల్‌లోనూ ఆడాడు. కోల్‌కతా నైట్ రైడర్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ జట్ల తరపున అతను ప్రాతినిధ్యం వహించాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో మోర్కెల్ బౌలింగ్ కోచ్‌గా వ్యవహరించనున్నారు. సెప్టెంబర్ 1నుంచి మోర్కెల్ బాధ్యతలు స్వీకరించనున్నాడు.

టీమ్-ఎ: శుభ్‌మన్(కెప్టెన్), అగర్వాల్, రియాన్ పరాగ్, ధృవ్ జురెల్, కెఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కొటియన్, కుల్దీప్, ఆకాశ్ దీప్, ప్రసిధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, ఆవేశ్ ఖాన్, కావేరప్ప, కుషగ్ర, సుశ్వంత్ రావత్.

టీమ్-బి: అభిమన్యు ఈశ్వరన్(కెప్టెన్), జైస్వాల్, సర్ఫరాజ్, రిషబ్ పంత్, ముషీర ఖాన్, నితీశ్ కుమార్, సుందర్, జడేజా, సిరాజ్, యశ్ దయాల్, ముఖేశ్ కుమార్, రాహుల్ చాహర్, సాయి కిషోర్, మోహిత్ అవస్థి, జగదీశన్(వికెట్ కీపర్).

టీమ్-సి: గైక్వాడ్(కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పటీధార్, అభిషేక్ పోరెల్, ఆర్యన్ జుయల్(వికెట్ కీపర్లు), సూర్యకుమార్ యాదవ్, బాబా ఇంద్రజిత్, హృతిక్ షోకెన్, మానవ్ సుథార్, ఉమ్రన్ మాలిక్, విజరు కుమార్, ఖంబోజ్, హిమాన్షు చౌహాన్, మార్కండే, సందీప్ వారియర్.

టీమ్-డి: శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), అథర్వ తైడే, యశ్ దూబే, పడిక్కల్, ఇషాక్ కిషన్(వికెట్‌కీపర్, శ్రీకర్ భరత్(వికెట్ కీపర్లు), రికీ బురు, శరన్ష్ జైన్, అక్షర్ పటేల్, ఆర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య థాకరే, హర్షిత్ రాణా, దేశ్‌పాండే, సెన్‌గుప్తా, సౌరభ్ కుమార్.

## కౌంటీల్లో చాహల్ మాయ



### తొలి మ్యాచ్‌లోనే ఐదు వికెట్లు

ఇంగ్లండ్ కౌంటీ క్రికెట్‌లో టీమిండియా లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ చెలరేగాడు. ఇంగ్లండ్ డొమెస్టిక్ వన్డే కప్‌లో నార్తంప్టన్‌షైర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న చాహల్.. ఈ కౌంటీ తరఫున ఆడిన తొలి మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శనతో అదరగొట్టాడు. కెంట్‌తో బుధవారం జరిగిన మ్యాచ్‌లో చాహల్ మాయాజాలం ధాటికి తొలుత బ్యాటింగ్ చేసిన కెంట్ 35.1 ఓవర్లలో 82 పరుగులకు కుప్పకూలింది. చహల్ 10 ఓవర్లలో కేవలం 14 పరుగులు మాత్రమే ఇచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. ఇందులో ఐదు మెయిడిన్ ఓవర్లు ఉండటం విశేషం. చాహల్‌తో పాటు జస్టిన్ బ్రాడ్ (6.1-1-16-3), లూక్ ప్రోక్టర్ (10-2-25-2) కూడా రాణించడంతో కెంట్ ఇన్నింగ్స్ ముగిసింది. ఆ జట్టు తరఫున జేడెన్ డెన్లీ (22), ఏకాంశ్ సింగ్ (10), మ్యాట్ పార్కిన్సన్ (17 నాటౌట్) మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. అనంతర 83 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన నార్తంప్టన్‌షైర్ 14 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. పృథ్వీ షా 17 పరుగులు చేసి ఔట్ కాగా.. జేమ్స్ సేల్స్ 33, జార్జ్ బార్లెట్ 31 పరుగులతో అజేయంగా నిలిచారు. బేయర్స్ స్వేన్ పోయెల్‌కు పృథ్వీ షా వికెట్ దక్కింది. కాగా, చాహల్ ఈ మ్యాచ్‌తో పాటు ఐదు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లు ఆడేందుకు నార్తంప్టన్‌షైర్‌తో ఒప్పందం చేసుకున్నాడు. నార్తంప్టన్‌షైర్ ఈ మ్యాచ్‌లో గెలిచినా క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించలేదు. ఇంగ్లండ్ డొమెస్టిక్ వన్డే కప్‌లో గ్రూప్ దశ మ్యాచ్‌లు నేటితో ముగిసాయి. 16 నుంచి క్వార్టర్ ఫైనల్స్, 18న సెమీస్, సెప్టెంబర్ 22న ఫైనల్ మ్యాచ్‌లు జరుగనున్నాయి.

## 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్




2024 పారిస్ ఒలింపిక్స్ ఘనంగా ముగిశాయి. 2028 లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్ సన్నద్ధత అప్పుడే మొదలైంది. ఒలింపిక్స్‌లో 1900 తర్వాత తొలిసారి క్రికెట్‌ను చేర్చారు. లాస్ ఏంజిల్స్ ఒలింపిక్స్‌లో క్రికెట్‌ను భాగం చేస్తున్నట్టు గత ఏడాది 2028 ఒలింపిక్ నిర్వహణ కమిటీ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అందుకు సంబంధించి మార్గదర్శకాలు, నిబంధనలు ఇంకా రూపొందించాల్సి ఉంది. కానీ అంతర్జాతీయ క్రికెట్ కమిటీ (ఐఓసీ)కి ప్రాథమికంగా సమర్పించిన ప్రణాళిక ప్రకారం మహిళలు, పురుషుల విభాగంలో ఆరు జట్లు చొప్పున పోటీ పడనున్నాయి. ఇందుకోసం ఐసీసీ ర్యాంకింగ్స్‌ను పరిగణనలోకి తీసుకోనున్నారు. వారం రోజుల వ్యవధిలో పోటీలు ముగిసేలా టీ20 ఫార్మాట్ మ్యాచులను ఐసీసీ ప్రణాళిక చేయనుంది. మహిళలు, పురుషుల మ్యాచులు ఏక కాలంలో జరిగే అవకాశం ఉంది. లాస్ ఏంజిల్స్‌లో క్రికెట్ మ్యాచులకు వేదిక ఇంకా ఖరారు కాలేదు. ఇక 2028 ఒలింపిక్స్‌లో క్రికెట్‌లో గ్రేట్ బ్రిటన్ జట్టును బరిలో నిలిపే అంశంపై ఇంగ్లాండ్, స్కాట్లాండ్ చర్చలు మొదలుపెట్టాయి. ఒలింపిక్స్‌లో గ్రేట్ బ్రిటన్ జట్లు మాత్రమే పోటీపడతాయి. ఐసీసీ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంగ్లాండ్ మెన్స్, ఉమెన్స్ విభాగాల్లో అర్హత సాధించినా.. గ్రేట్ బ్రిటన్ జెండాతోనే జట్టు బరిలోకి దిగుతోంది. ఇంగ్లాండ్‌తో పాటు స్కాట్లాండ్ క్రికెటర్లు సైతం జట్టులో చోటు సాధిస్తారు. ఇందుకోసం అనుసరించాల్సిన వ్యూహంపై ఈసీబీతో స్కాట్లాండ్ క్రికెట్ బోర్డు మంతనాలు జరుపుతుంది.

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...




VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com